

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 112 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 23, మార్చి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


తెలంగాణలో పాతుకుతున్న ఆంధ్ర ఉద్యోగులు

స్పెషల్ కేసులు అంటూ అనుమతులిస్తున్న ప్రభుత్వం

తెలంగాణ ఉద్యోగుల పదోన్నతులకు దిక్కులేదు

ఇంకా ఆంధ్ర ఉద్యోగులను తెలంగాణకు రప్పించడం సిద్ధిచేటు

అన్ని శాఖల్లో పాతుకుపోతున్న ఆంధ్ర ఉద్యోగులు

తెలంగాణ ఉద్యోగులను విస్మరిస్తున్న ప్రభుత్వం

తెలంగాణలో సమర్థవంతమైన అధికారులు లేరా

స్పెషల్ కేసులంటూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డర్లు తీయడమేంది

తెలంగాణ విభజన చట్టాన్ని నీరుగారిస్తున్నారు


రాష్ట్రం ఏర్పడ్డాకే ఎక్కువ రాజకీయాలు చేస్తున్నారు



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



# అదరగొడుతున్న ఆంధ్ర అధికారులు !



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Energy Department- APGENCO- Inter-State deputation of Sri J.V. Durga Rao (Emp.Id 1070826), Deputy Executive Engineer (Elec), APGENCO, Vijayawada to Telangana Southern Power Distribution Company Limited (TGSPDCL), Hyderabad for a period of Three (3) Years as a special case - Orders- Issued.

ENERGY (OP.A3) DEPARTMENT

G.O.RT.No. 20 Dated: 20-03-2026
Read the following:-

1. Circular Memo No.9940/SPF & MC/2015-2, dt.06.10.2017 of General Administration (SPF&MC ) Department.
2. From CMD, TGSPDCL, Hyderabad, Lr.No.CE(HRD&TRG)/GM (Adm)/AS (Estt)/ PO-B/JA/52/25, Dt: 20.12.2025
3. From MD, APGENCO, Lr.No.MD/ APGENCO/ CGM (ADM,IS&ERP)/ DS (ADM)/EE (ADM)/ D.No.109/2025, Dt.22.12.2025.
4. From MD, APGENCO, Lr.No.MD(APGENCO)/CGM(ADM, IS & ERP)/DS(ADM)/ EE(ADM) /D.No.25/25, Dt.13.01.2026.

&&&

ORDER:

In the circumstances as reported by the Managing Director, APGENCO, Vijayawada in the references 3rd & 4th read above and keeping in view of the consent given by the Chairman & Managing Director, Telangana Southern Power Distribution Company Limited (TGSPDCL), Hyderabad in the reference 2nd read above, Government, after careful examination of the matter, hereby order for the Inter-State deputation of Sri J.V. Durga Rao (Emp. Id 1070826), Deputy Executive Engineer (Elec), APGENCO, Vijayawada to Telangana Southern Power Distribution Company Limited (TGSPDCL) initially for a period of Three (3) years in relaxation of the guidelines issued in the reference 1st read above as a special case.

2. Sri J.V. Durga Rao (Emp. Id 1070826), Deputy Executive Engineer (Elec), APGENCO, Vijayawada is not entitled for any TA and DA claims since the Inter-State deputation is ordered on his request and other conditions as stipulated in the reference 1st read above.

3. The Managing Director, APGENCO, Vijayawada is requested to take necessary further action accordingly, in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

K. VIJAYANAND
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT (FAC)

To
The Managing Director, APGENCO, Vijayawada.
The Individual (Through the Managing Director, APGENCO, Vijayawada)
The Chairman & Managing Director, TGSPDCL, Hyderabad.
Copy to:
The General Administration (SR) Department.

(pto)

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

అవినీతిని పెంచి పోషించుకోవడం కోసమే ఆంధ్ర ఉద్యోగులను ఆంధ్ర అధికారులను తెలంగాణకు తిరిగి తప్పించుకుంటున్నారని తెలంగాణ ప్రభుత్వం పై డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన ధ్వజమెత్తారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఇప్పటికే పదవి విరమణ పొందిన అధికారులు ఉద్యోగులు పాతుకుపోయి వ్యవస్థలను బదునం పాలు చేస్తుండగా తెలంగాణ విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని విడిచి ఆంధ్రకు వెళ్లిన అధికారులు ఉద్యోగులందరూ విభజన చట్టాన్ని కట్టుబడి విధులు నిర్వహిస్తుండగా అవకాశం లేని కాడ ఆంధ్రా నుండి కావలసిన అధికారులను ఉద్యోగులను రహస్యంగా తెలంగాణకు పిలిపించుకుంటూ కీలకమైన పదవులలో కొనసాగించడమే కాకుండా వ్యవస్థలను ఆంధ్ర అధికారుల చేతుల్లో పెడుతుండడం తెలంగాణ విభజన చట్టానికి పూర్తి విరుద్ధమని తెలిపారు. నాయకులు తప్పు చేస్తున్నారో మంత్రులు తప్పు చేస్తున్నారో ఉన్నతాధికారులు తప్పు చేస్తున్నారో ఎవరికి అంత చిక్కడం లేదు గానీ సచివాలయ కార్యాలయం నుండి అధికారికంగా ఆంధ్ర అధికారులను స్పెషల్ కేసుల కింద తెలంగాణకు తీసుకొచ్చుకోవడం ఎంతటి దుర్మార్గమో తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

- మిగతా 2లో..


## “సెక్స్, మత్తు, బ్లాక్‌మెయిల్‌తో

### 58 మహిళల జీవితాలను నాశనం చేసిన కీచక జ్యోతిష్యుడి ఘోర బండారం బట్టబయలు!”

జై భీమ్ న్యూస్(మహారాష్ట్ర)

మహారాష్ట్రలోని నాసిక్‌లో పేరొందిన రాజకీయ జ్యోతిష్యుడిగా పేరుపొందిన అశోక్ ఖరత్ అసలు రూపం బయట పడింది. దేవుడి పేరుతో, జ్యోతిష్యం పేరుతో ప్రజలను మోసం చేస్తూ, మహిళలను లక్ష్యంగా చేసుకుని దారుణాలకు పాల్పడిన ఈ కీచకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల ప్రకారం, అశోక్ ఖరత్ తన ఫామ్ హౌస్‌ను నేరాలకు కేంద్రంగా మార్చుకుని, మహిళలకు మత్తు పదార్థాలు


- మిగతా 2లో..



## కన్నవారిని వదిలేస్తే జీతంలో కోత

తెలంగాణలో కొత్త చట్టం

7



### తెలంగాణ అంగన్వాడీలకు

# కొత్త ఫోన్లు!

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లకు కొత్త మొబైల్ ఫోన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పోషణ్ ట్రాకర్ ద్వారా అంగన్వాడీ వివరాలను అప్డేట్ చేసేందుకు ఇదివరకే ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లు పాతబడిపోవడంతో.. కొత్త ఫోన్లు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పది రోజుల్లోనే సీఎం రేవంత్ ఆ ఫోన్లను అందజేయనున్నట్లు సమాచారం. కొత్తగా 4జి ర్యామ్, 64జీబీ మెమొరీ సామర్థ్యం ఉన్న ఫోన్లనుఇవ్వనున్నారు.అంగన్వాడీ టీచర్ ప్రతిరోజు ఫోన్‌లో పోషణ్ ట్రాకర్ యాప్‌లో 14 రకాల వివరాలు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది.




## చావు దెబ్బల్లో.. దాగుంది “ఇ”వరు

శ్రీవిద్య చావుకు అసలు కారకులు “ఇ”వరు

శ్రీవిద్య పై జరిగిన దాడిని ఎందుకు దాస్తున్నారు
నా బిడ్డను కొట్టి చంపారు.....శ్రీవిద్య తల్లి
శ్రీవిద్య దాడిలో అసలు కారకులు “ఇ”వరు
శ్రీవిద్యను నిర్బంధించి కొట్టారు.శ్రీవిద్య తల్లి
అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది
శ్రీవిద్య పై దాడికి పరోక్షంగా సహకరించింది “ఇ”వరు
శ్రీవిద్య చాలా బాదారు



దొంగతనం పోపారు
శ్రీవిద్య ఫోను ఎవరు లాక్కున్నారు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

## "సెక్స్, మత్తు, బ్లాక్‌మెయిల్‌తో


### 58 మహిళల జీవితాలను నాశనం చేసిన కీచక జ్యోతిష్యుడి ఘోర బండారం బట్టబయలు!"

మొదటి పేజీ తరువాయి

ఇచ్చి, వారి బలహీన స్థితిని ఉపయోగించుకుని అత్యాచారాలకు పాల్పడ్డాడు. ఈ ఘటనల్లో సుమారు 58 మంది మహిళలు బాధితులుగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సంపన్న మహిళలను టార్గెట్ చేసి, వీడియోలు తీసి, వాటితో బ్లాక్‌మెయిల్ చేసి భారీగా డబ్బులు దోచుకున్నాడని అధికారులు వెల్లడించారు. ఈ దారుణాలపై ఒక 35 ఏళ్ల మహిళ ధైర్యంగా ఫిర్యాదు చేయడంతో అసలు కథ బయటకు వచ్చింది. ఆమెను కొన్ని నెలల పాటు బందీగా ఉంచి, శారీరకంగా మరియు మానసికంగా చిత్రహింసలకు గురిచేశాడని ఆరోపణలు ఉన్నాయి. అశోక్ ఖరత్ రాజకీయంగా బలమైన వ్యక్తి కావడంతో ముందస్తు సమాచారం అందితే సాక్ష్యాలు నాశనం చేసే అవకాశం ఉందని భావించిన పోలీసులు, అత్యంత రహస్యంగా అర్ధరాత్రి ఆపరేషన్ నిర్వహించారు. దొంగల మాదిరిగా నటిస్తూ ఫామ్ హౌస్‌లోకి చొరబడి, అతడిని అదుపులోకి తీసుకుని, బెడ్‌రూమ్ సహా అన్ని గదులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సీసీ కెమెరాలు, వీడియో రికార్డింగ్స్, ల్యాప్‌టాప్‌లు, హార్డ్‌డిస్కులు, మొబైల్ ఫోన్లు, మరియు దాదాపు రూ.200 కోట్లకు సంబంధించిన ఆస్తుల డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వీడియోలను చూసిన పోలీసులే షాక్‌కు గురయ్యారు. అందులో మహిళలకు డ్రగ్స్ ఇవ్వడం, వారిపై లైంగిక దాడులు చేయడం వంటి అమానుష ఘటనలు రికార్డు అయ్యాయి. ఈ కేసులో మరో సంచలన అంశం ఏమిటంటే, అతడిని గురువుగా భావించి పాదపూజ చేసిన మహారాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రూపాలీ చక్రకర్ కూడా ఈ వివాదంలో చిక్కుకుని రాజీనామా చేయాల్సి వచ్చింది. జ్యోతిష్యం, దైవం పేరుతో మోసం చేసి, మహిళల జీవితాలతో ఆటలాడిన ఈ దుర్మార్గుడిపై పోలీసులు పక్కా ఆధారాలతో కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. ఇంకా ఈ కేసులో మరిన్ని బాధితులు బయటకు వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

**జాగ్రత్త:** దేవుడు, జ్యోతిష్యం పేరుతో వచ్చే ప్రతి ఒక్కరినీ నమ్మే ముందు ఒకసారి ఆలోచించాలి. విశ్వాసం పేరుతో జరిగే ఈ మోసాలు సమాజానికి ముప్పుగా మారుతున్నాయి.

## జూబ్లీహిల్స్ రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు బ్రేక్



**బంజారాహిల్స్, జై భీమ్ న్యూస్**

నగరంలోని బంజారాహిల్స్ విరించి ఆసుపత్రి నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు చేపట్టాలనుకున్న రోడ్డు విస్తరణ పనులకు హైకోర్టు తాత్కాలికంగా అడ్డుకట్ట వేసింది. ఈ ప్రాజెక్టు కోసం జీహెచ్ఎంసీ చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, తదుపరి చర్యలన్నీ వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీని ఆదేశించింది. విచారణ సందర్భంగా జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. భూసేకరణ చట్టం సెక్షన్ 21 ప్రకారం బాధితులకు నోటీసులు జారీ చేసేంత వరకు వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో పారదర్శకత లోపించిందని అభిప్రాయపడింది. మార్చి 6న జారీ చేసిన నోటిఫికేషన్‌లో పునరావాస ప్రాంతం గురించి ప్రస్తావించకపోవడాన్ని తప్పుబట్టింది. భూసేకరణ నోటిఫికేషన్‌ను కేవలం వెబ్‌సైట్‌లో కాకుండా, ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న రెండు దినపత్రికల్లో (ఒకటి తప్పనిసరిగా తెలుగు పత్రిక అయి ఉండాలి) ప్రచురించాలని సూచించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం రోడ్డు విస్తరణ ప్రణాళికను పునఃసమీక్షిస్తున్నట్లు తెలిసింది. కోర్టు సూచించిన విధంగా చట్టపరమైన చిక్కులు లేకుండా ముందుకు వెళ్లేందుకు, ప్రముఖ తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ కేసులో దెబ్బతింటున్న ఆస్తుల వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని జీహెచ్ఎంసీని ఆదేశించిన ధర్మాసనం, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## కవలల పెళ్లిలో విషాదం..

### నెల తిరగకముందే నవ వరుడు ఆత్మహత్య

**కామారెడ్డి, జై భీమ్ న్యూస్**

కామారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నెల రోజుల క్రితం కవల సోదరీమణులను వివాహం చేసుకొని వార్తల్లో నిలిచిన కవల సోదరులలో ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పెళ్లయిన నెల రోజులు కూడా గడవకముందే ఈ ఘోరం జరగడంతో ఇరు కుటుంబాల్లో తీవ్ర శోకం నెలకొంది. వివరాల్లోకి వెళితే.. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన దుంపటి వినయ్ కుమార్ (31), విజయ్ కుమార్ కవల సోదరులు. వినయ్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. వీరికి తడ్వాయి మండలం దేమి కలాన్‌కు చెందిన కవల సోదరీమణులు కీర్తి, కీర్తనలతో గత నెల ఫిబ్రవరి 22న 'ట్విన్స్ డే' రోజున వివాహం జరిగింది. వినయ్.. కీర్తిని, విజయ్.. కీర్తనను పెళ్లాడారు. ఈ అరుదైన వివాహం స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే, ఉగాది పండుగ రోజున ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వినయ్ కుమార్ తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా అతని ఆచూకీ లభించలేదు. ఈ క్రమంలో, పొరుగున ఉన్న రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద మానేరు వాగులో ఓ మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు విచారణ చేపట్టగా, అది వినయ్ కుమార్ మృతదేహంగా గుర్తించారు. వినయ్ ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, పెళ్లయిన కొద్ది రోజులకే అతను ఇంత తీవ్ర నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు అంతుచిక్కడం లేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. సంతోషంగా సాగుతుందనుకున్న వారి జీవితంలో ఇంతటి విషాదం చోటుచేసుకోవడం గ్రామస్థులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.

# అదరగొడుతున్న ఆంధ్ర అధికారులు

మొదటి పేజీ తరువాయి


పసిగట్టాలన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వం పెద్దగా పట్టించుకోవడంలేదని అంతేకాకుండా వాళ్లకు రావాల్సిన ఉద్యోగ ధర్మం లోని బెనిఫిట్స్ను చెల్లించడానికి ప్రభుత్వం విముఖత చూపడమే కాకుండా ఆర్థికంగా నష్టాల్లో ఉన్నామంటూ ముఖ్యమంత్రి స్థాయి లాంటి నాయకుడు ఉద్యోగులను నేరుగా మందలిస్తుండడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఇప్పటికే ఐఏఎస్ అధికారులకు ఆంధ్రకు కేటాయించబడిన అధికారులను తెలంగాణలో పలు అధికార సేవల్లో కొనసాగించడం మూలంగా న్యాయస్థానాలు సైతం తప్పుపడుతూ ఎవరికి కేటాయించిన రాష్ట్రాల్లో వాళ్లు విధులు నిర్వహించాలని కఠినమైన ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రభుత్వాలు పాటించక తప్పలేదన్నారు.సరిగ్గా అదే సమయంలో పలు ఉన్నతాధికార కార్యాలయాల్లో ఆంధ్ర నుండి అధికా రులను తెప్పించకుంటుండడమే కాకుండా వాళ్ల సేవలను నేటికీ వాడుకుంటున్నారని ఇదేమి విచిత్రమో తెలియదు గాని తెలంగాణ ప్రాంతంలో అధికారులేనట్లు ఉద్యోగులేనట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కేసుల కింద ఆంధ్ర అధికారులను తెప్పించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారిక జీవో ఆర్టీ నెంబర్ 20 ప్రకారం జెవి విజయ రావ్ ఎంప్లాయ్ ఐడి నెంబర్ 1070826 డిప్యూటీ ఎలక్ట్రిషన్ ఇంజనీర్ ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారిని తేదీ 20/03/2026 న స్పెషల్ కేసు కింద తెలంగాణ విద్యుత్ శాఖకు డిప్యూటేషన్ కింద బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం వింతగా ఉందన్నారు.ఇతను మూడు సంవత్సరాల కాలం పాటు తెలంగాణ విద్యుత్ శాఖలో ఉన్నతాధికారిగా పనిచేయబోతుండడం తెలంగాణ విద్యుత్ శాఖపై ఆంధ్ర ఆధిపత్యాన్ని పెంచుతున్నారని స్పష్టంగా వెల్లడవుతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థ అతలాకుతలంగా ఉందని విద్యుత్ కోతలు రాష్ట్ర ప్రజలను రైతులను సన్న కారు వ్యాపారస్తులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తుండగా అలాంటి వాళ్లపై మరో భారం వేయడానికి ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతానికి చెందిన జీవీ విజయరావును తెలంగాణకు తీసుకురావడం వెనకాల రాజకీయ పలుకుబడితో పాటు అధికార దుర్వినియోగం జరిగిందని తీవ్రంగా విమర్శించారు.ప్రభుత్వాలు మారుతున్న తెలంగాణ ఉద్యోగులకు అవమానాలు తప్పడం లేదని ప్రభుత్వ ఉద్యోగులను కేవలం పనిముట్లుగా వాడుకుంటూ అధికార యంత్రంగాలను నాయకుల గుప్పిట్లో పెట్టుకుంటుండడమే కాకుండా వ్యవస్థల ఆర్థిక లావాదేవీలను నేరుగా ప్రభుత్వమే తమ గుప్పిట్లోకి తీసుకున్నట్లుగా తెలంగాణ ప్రజలు మనస్థాపానికి లోనవుతున్నారన్నారు.ఒకవైపు ఆంధ్ర మీడియా తెలంగాణను కుదేస్తుండగా ఆంధ్ర వ్యాపారులు ఆంధ్ర పారిశ్రామికవేత్తలు ఆంధ్ర కాంట్రాక్టర్లు ఆంధ్ర సినీ రంగానికి సంబంధించిన ప్రముఖులు తెలంగాణను ఇప్పటికే తమ వశం చేసుకున్నారని హైదరాబాద్ ప్రాంతంలో పూర్తిగా నిండుకొని పోయారని గుర్తు చేశారు.అదే సందర్భంలో రాజకీయాలకు అతీతంగా పనిచేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు ఆంధ్ర తెలంగాణ అనే భేదం లేకుండా పలుకుబడి కలిగిన అధికారులంతా ఇవర్గాల రాజకీయ నేతలను సమన్వయం చేసుకొని ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను ఒప్పించుకొని ఇప్పటికీ తెలంగాణ ప్రాంతంలో వదిలిపెట్టకుండా డిప్యూటేషన్ల పేరు మీద తెలంగాణలో చొరబడుతున్నారని ఇదంతా రాజకీయ స్వలాభాలకు రాజకీయ కాంట్రాక్టు వ్యాపారాలకు సహాయపడటం కోసం దోహదపడటం కోసం మాత్రమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆంధ్ర అధికారులను తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో నింపుతుందని తీవ్రంగా మందలించారు.తలా తోక లేని నిర్ణయాలతో తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రకు తాకట్టు పెట్టే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతానికి చెందిన ప్రముఖులపై ఎక్కడి లేని ఆదరాభిమానాలను ప్రేమానురాగాలను చూపిస్తుందని ఎద్దేవ చేశారు.ప్రభుత్వాలు ఉద్యోగులను ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ ఉద్యోగ సంఘాల నేతలు మాత్రం, అధికార సంఘాల నేతలు మాత్రం, ప్రభుత్వాల పక్షాన వత్తాసు పలుకుతూ ఉద్యోగుల హక్కులను అధికారుల హక్కులను ప్రభుత్వాలకు తాకట్టు పెడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ఉద్యోగ సంఘాల నేతలు అధికార సంఘాల నేతలు తప్పకుండా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని అలాంటి సందర్భాల్లో కూడా ఉద్యోగ సంఘాల నేతలు అధికార సంఘాల నేతలు మౌనాన్ని ప్రదర్శించి తమ నిజాయితీని చాటుకుంటున్నారని అవహేళన చేశారు.నిజాయితీగా ప్రస్తావించాల్సి వస్తే ప్రభుత్వాలు నడుస్తున్నదే ఉన్నతాధికారులు ప్రభుత్వ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తుండడం వలన అన్న సంగతిని మర్చిపోయి ప్రభుత్వం ఏం చేసినా మౌనంగా చూస్తూ ఊరుకుండాలనే అణిచివేతను ప్రభుత్వం అధికార ఉద్యోగులపై కూడా కొనసాగిస్తుండడం ప్రజలు గుర్తిస్తున్నంత సులువుగా అధికారులు గాని ఉద్యోగులు గాని ఏమాత్రం గుర్తించలేకపోతున్నారని తెలిపారు.ప్రాంతమే విడిపోయినప్పుడు ఉద్యోగులను ఎలా తీసుకొస్తారు అంటూ తెలంగాణ సమాజం హెచ్చరిస్తుందని గుర్తు చేశారు.ఒకవైపు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ కార్యాలయాల అవినీతి దోపిడీ అక్రమాల దోపిడీ విచ్చలవిడిగా పెరిగిపోతుండగా మరోవైపు ప్రభుత్వాలు ఒంటెద్దులనిర్ణయాలతో ఆంధ్ర ప్రాంతపు అధికార ఉద్యోగులపై ఎక్కడలేని ఆదరణ కనపరుస్తుందని గుర్తు చేశారు.తెలంగాణలో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వాలను ప్రశ్నించే దమ్ము లేక ప్రభుత్వం వాళ్లను ఎంతలా అణచివేస్తే అంతలా జపం పాడుతున్నారని దీని బట్టి చూస్తే ఆంధ్ర ఉద్యోగులపై ఆంధ్ర అధికారులపై తెలంగాణ రాష్ట్ర అధికార ఉద్యోగ సంఘాల నేతలు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలన్నారు.ఏ ప్రభుత్వ కార్యాలయంలో నైనా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వం పైనే ఉంటుండగా ప్రతి కార్యాలయంలో ప్రభుత్వం తరఫున బాధ్యతగా నిలుస్తున్న నాయకులైతేనేమి అధికారులైతేనేమి ప్రభుత్వ వ్యవస్థలపై రాజకీయాలు చేస్తున్నారని రాజకీయ అధికార పైరవీలు ఉంటే గాని ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు జరగడం లేదని అధికారులు కూడా నాయకులతో చెప్పేవరకు ఎలాంటి పనులు చేయడం లేదని అలాంటి మొండి వైఖరిని మొద్దు బారినతనాన్ని విడనాడటం కోసమైనా ప్రభుత్వ యంత్రాంగాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని సూచించారు.ప్రజలను పాలిస్తున్న ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని 14 సంవత్సరాలుగా పోరాడి ప్రాణత్యాగాలు చేసుకొని తెచ్చుకున్న తెలంగాణను చిన్నగా మెల్లగా ఆంధ్ర వాళ్లకు అప్పగించే కుట్రపూరితమైన రహస్య ఒప్పంద వ్యవహారాలు సాగుతున్నాయని వాటిని తెలంగాణ ప్రజలు క్షేత్రస్థాయిలో అర్థం చేసుకొని తెలంగాణ ప్రాంతాన్ని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.నీళ్లు ఒకవైపు నిధులు ఒకవైపు నియమకాలు మరోవైపుగా దారి మల్లుతున్నాయని తెలంగాణ ప్రాంతం ప్రస్తుతం 12 ఏళ్లుగా అంతకుముందు ఐదేళ్లుగా ఉద్యోగాలు లేక పోరాటాలతోనే గడిపారని ఇప్పుడు కూడా పోరాటాలతోనే బతుకుతున్నారని అదే ప్రజల పాలిట శాపంగా మారిపోతుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల అప్పుడు మాత్రమే అధికారులకు గానీ ప్రభుత్వాలకి గాని అన్ని పార్టీల నాయకులకు గాని ప్రజలపై ఎక్కడలేని విశ్వాసంతో కూడిన ప్రేమ చూపిస్తారని ఎన్నికలు అయిపోయిన మరుక్షణమే ప్రజలపై ఇలాంటి రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తారని గుర్తు చేశారు.ఒకవైపు ఉద్యోగ నియామకాలపై మరోవైపు అధికారుల స్థానచలనంపై ఇంకొక వైపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికార ఉద్యోగుల బదిలీల వ్యవహారాలపై ఇప్పటికే ఉన్నత న్యాయస్థానాల్లో అత్యున్నత న్యాయస్థానాల్లో లెక్కలేనన్ని కేసులు వేయబడ్డాయని వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తూనే ఉందని హెచ్చరించారు.తెలంగాణ అధికారులారా తెలంగాణ ఉద్యోగులారా ఇప్పటినుండి ఆంధ్ర అధికార ఉద్యోగుల కొమ్ముకాసుకుంటూ వాళ్లను జపించండి అంటూ అవహేళన చేశారు.మన ప్రాంతం మనది ఇతరుల ప్రాంతం ఇతరుల అయినప్పుడు మన ప్రాంతంపై ఇతర ప్రాంతం వాడి పెత్తనం ఏందంటూ తీవ్రంగా మందలించారు.ఇకనైనా తెలంగాణ ఉద్యోగులు ఐక్యతను కనపరుస్తూ ఉద్యోగుల హక్కులతో పాటు తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల రక్షణను దగ్గరుండి చూసుకోండి అంటూ తెలిపారు లేనియెడల తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పెత్తందారుల చేతుల్లో మరికొంత కాలం నలిగిపోక తప్పదు హెచ్చరించారు.

# చావు దెబ్బల్లో దాగుంది "ఇ"వరు

### శ్రీవిద్య చావుకు అసలు కారకులు "ఇ"వరు
### శ్రీవిద్య పై జరిగిన దాడిని ఎందుకు దాస్తున్నారు
### నా బిడ్డను కొట్టి చంపారు.....శ్రీవిద్య తల్లి
### శ్రీవిద్య దాడిలో అసలు కారకులు "ఇ"వరు
### శ్రీవిద్యను నిర్బంధించి కొట్టారు.శ్రీవిద్య తల్లి
### అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది
### శ్రీవిద్య పై దాడికి పరోక్షంగా సహకరించింది "ఇ"వరు
### శ్రీవిద్య చాలా బాదారు దొంగతనం పోపారు
### శ్రీవిద్య ఫోను ఎవరు లాక్కున్నారు

**మధిర జై భీమ్ న్యూస్:-**

ఆ రెండు రోజులు శ్రీవిద్యను మెస్ హాల్లో 'భోజనం చేయకుండా నిర్బంధించింది "ఇ"వరు అంటూ శ్రీవిద్య తల్లి అంజమ్మ విశ్వవిద్యాలయ అధికారులను ప్రశ్నిస్తుంది.తన కూతురిని విచక్షణారహితంగా దెబ్బలు కొట్టి దొంగతనం నింద మోపి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి బలవంతపు అవమానంతో దొంగతనం అనే నింద మోపి ఆత్మహత్యకు కాలకులయ్యారని తెలిపారు.శ్రీవిద్యపై దాడికి పాల్పడిన సీనియర్ విద్యార్థినిల మొబైల్ నెంబర్స్ ఆధారంగా సిడిఆర్ రికార్డ్స్ వివరాలను విశ్వవిద్యాలయ అధికారులచే వేయబడిన కమిటీ విచారణ చేయడం లేదని మనోవేదన చెందారు.బడిగుండ్లపాడెం గ్రామంలో ఆదివారం శ్రీవిద్య ఏడవ దినాన్ని జ్ఞాపకం చేసుకుంటూ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా తన తల్లి కుటుంబ సభ్యులు బంధువులు తీవ్రమైన మనోవేదనలో తీవ్రమైన దుఃఖసాగరంలో ఉంటూ మాట్లాడుతున్న మాటలను బట్టి శ్రీవిద్యను పకడ్బందీ ప్లాన్ తో పకడ్బందీ ప్రణాళికతో వేధింపులతో కూడిన దాడిని చేశారని దాడి వెనకాల "ఇ"వరో ఉన్నారని వారిని రక్షించడం కోసం విశ్వవిద్యాలయ అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు వాళ్ళ దృష్టికి వచ్చిందని తెలిపారు.వాంగ్మూలాలు రాయించుకున్నది ఎవరు అంటూ తన తల్లి గుర్తు చేశారు.ఐదుగురు విద్యార్థినిలు "ఇ"వరెవరితో మాట్లాడారో వాటి ఆధారాలు బయటకు రావాలని డిమాండ్ చేశారు ఇప్పటికే శ్రీవిద్య మరణ వాంగ్మూలం ఆదారంగా ప్రధాన కేసు నమోదు చేయబడిందని విశ్వవిద్యాల అధికారులు వేయబడిన కమిటీ తప్పుడు నివేదిక సిద్ధపరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు శ్రీవిద్య తల్లి హెచ్చరిస్తున్నారు. ఇప్పటివరకు విశ్వవిద్యాలయం నుండి తన కూతురుకు జరిగిన అన్యాయంపై అధికారులు చేయబోయే చర్యల్లో ఏ విధమైనటువంటి హామీ రాలేదని దాడికి పాల్పడిన సీనియర్ విద్యార్థినిలను సస్పెండ్ చేస్తామని హామీ ఇచ్చిన అధికారులు పత్రంతో తల్లిదండ్రులకు అప్పగించారని అది కూడా మొబైల్ ఫోన్లను రికవరీ చేసుకోవాల్సి ఉంటుండగా వాళ్లకి అప్పగించారని కేసు విచారణలో అందరి మొబైల్ ఫోన్స్ కీలక ఆధారం కాబోతుండగా మొబైల్స్ రికవరీ చేయకుండా విద్యార్థినిలను ఎలా పంపారంటూ అధికారులను నిలదీశారు. విశ్వవిద్యాలయం అంతా బంగారం దొంగతనం జరిగిందని ల్యాప్టాప్ లు దొంగతనం జరిగాయని పిచ్చికూతలు కూస్తున్నారని తన కూతురిని కొట్టిన విషయం నిర్బంధించిన విషయం దాడి చేసిన విషయం రాగింగ్ చేసిన విషయం మానసికంగా వేధించిన విషయం దొంగతనం మోపి పోలీస్ స్టేషన్ పాలు చేసిన విషయం చేయని తప్పుకు శిక్షణ అనుభవించే విధంగా విశ్వవిద్యాలయం అంతా తన కూతురిపై దుష్ప్రచారం చేసిన విషయం ఎందుకు పరిగణలోనికి రావడం లేదంటూ సూటిగా ప్రశ్నించారు.విశ్వవిద్యాలయంలో అనేక దాడులకు అనేక అక్రమాలకు అనేక అవినీతిలకు పాల్పడుతున్న వ్యక్తులపై కమిటీలు వేస్తూ వాళ్ల కమిటీలలో బాధ్యులనే సభ్యులుగా పెడుతూ వారు చేసిన తప్పులను వాళ్లే ఒప్పులుగా రాసుకుంటూ కమిటీలు మూసి వేసుకుంటున్నారని అలాంటి పరిణామాలు దృష్ట్యా విశ్వవిద్యాలయ అధికారులు తన కూతురికి చేయబోయే న్యాయం పట్ల ఇప్పటివరకు అధికారులు చేసి స్పష్టత లేదని తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఒక తల్లిగా చేతికి వచ్చిన కూతుర్ని అ కారణంగా పోగొట్టుకున్నానని ఎంతో కష్టపడి ప్రేమానురాగాలతో శ్రీవిద్య అని పెంచుకున్నానని తల్లి అంజమ్మ కన్నీరు మున్నీరు అవుతుంది. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అధికారిక హోదాలో శ్రీవిద్య పై జరిగిన దాడి పట్ల ఆత్మహత్య జరిగిన విధానం పట్ల సమగ్ర విచారణ చేపట్టడం కోసం స్వయంగా పోలీస్ ఉన్నతాధికారులకు లేఖ రాసి తన నిజాయితీ నిరూపించుకోవాలని తల్లి అంజమ్మ కోరారు.ఇప్పటికే విద్యార్థి సంఘాలు రోజుకు ఒక కార్యక్రమంతో శ్రీవిద్య ఆత్మహత్యకు సంఘీభావం తెలుపుతూ నిరసనలు తెలుపుతూ ఉద్యమాలు చేస్తూ న్యాయపోరాటం కొనసాగిస్తున్నారని కేయూ లోనే కాకుండా సమాజమంతా శ్రీవిద్య ఆత్మహత్య పట్ల తీవ్ర మనోవేదన చెందుతున్నారు.తప్పులకు దాడులకు అసత్య ప్రచారాలకు సీనియర్ విద్యార్థినీలను పురికొల్పిన వ్యక్తుల పై యే ఒక్కరు దృష్టి పెట్టడం లేదని బాధపడుతున్నారు.ఏమైనా శ్రీవిద్య ఆత్మహత్య కేసులో నిజమైన వాస్తవాలు లభించే కోణంలో పరోక్షంగా సహకరించి దారులకు పురుగలిపిన వ్యక్తులపై క్షేత్రస్థాయి విచారణ జరగాలని శ్రీవిద్య జరిగిన అన్యాయం మరి ఎవరికి జరగకూడదని తన తల్లి కుటుంబ సభ్యులు హెచ్చరిస్తున్నారు.చివరకు శ్రీవిద్య మరణ విషయం విశ్వవిద్యాలయ అధికారులకు పట్టింపు లేకుండా పోతుందని తన తల్లి బాధపడుతుంది.తన కూతురు చావు కారకులైన వ్యక్తులను ఇంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదంటూ తెరిచారు.ఈ సందర్భంగా పలువురు సంఘాల నేతలు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తన తల్లి అంజమ్మకు హామీ ఇచ్చారు.



# నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి





**భావి తరాల కోసం ప్రతి నీటి బొట్టు విలువైనది: మంత్రి సీతక్క**

**హన్మకొండ, 22 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మానవ మనుగడకు నీరు ప్రాణాధారం అని, ప్రతి నీటి బొట్టు అమూల్యమని భావించి పొదుపుగా వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్కతో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నీటిని వృథా చేయడం వల్ల రానున్న రోజుల్లో తీవ్ర నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూగర్భ జలాలు పెరగాలంటే ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. చెట్లు పెంచకపోతే భవిష్యత్తులో గాలిని కూడా కొనాల్సిన పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన నీటిని వినియోగించాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్లపై ఆధారపడవద్దని సూచించారు. అలాగే ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. రైతులు అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, వాటి వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ జీవనానికి మూలాధారమైన పంచభూతాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగిస్తూ భవిష్యత్ తరాలకు అందించడం మనందరి కర్తవ్యమని తెలిపారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీరు మరియు ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నీటి మధ్య తేడాను అధికారులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తదితర అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో అరుణ-శ్రీధర్ కౌన్సిలర్‌కు ఘన సత్కారం

**శ్రీ షిరిడీ సాయి పరపతి సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ**
**అభివృద్ధి పథంలో 10వ డివిజన్‌కు నూతన దిశా నిర్దేశం**



**మార్చి 22 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)**

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజాస్వామ్య వేడుకల వాతావరణం నెలకొంది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థిగా 10వ డివిజన్ కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన శ్రీమతి తుమ్మల అరుణశ్రీ-ధర్ ని శ్రీ షిరిడీ సాయి పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం విశేషంగా సత్కరించారు.సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో కౌన్సిలర్‌ను ఘనంగా సన్మానించిన సంఘం సభ్యులు, ఆమె విజయాన్ని ప్రజల ఆశల విజయంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ “ప్రజలు ఉంచిన విశ్వాసం అమూల్యం. ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత మీపై ఉంది. 10వ డివిజన్‌ను పట్టణంలోనే ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దాలని, పారిశుధ్యం, మౌలిక వసతులు, సుందరీకరణలో కొత్త ప్రమాణాలు నెలకొల్పాలని” ఆకాంక్షించారు. కౌన్సిలర్ శ్రీమతి తుమ్మల అరుణ స్పందిస్తూ “నన్ను గెలిపించిన ప్రతి ఓటరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. అభివృద్ధే నా లక్ష్యం. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటాను” అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్‌కు అభినందనలు తెలిపారు.

# కిక్కిరిసిపోయిన మేడారం గద్దెలు

**సమ్మక్క సారాలమ్మకు ప్రత్యేక పూజలు**




**తాడ్వాయి మార్చి 22 : జైభీమ్ న్యూస్**

యస్ యస్ తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారక్క వన దేవతల దర్శనం కోసం ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. గద్దెల వద్ద జన సంద్రం అయింది మన తెలంగాణా నుండే కాకుండా సత్తిష్ గడ్ ఒరిస్సా మహారాష్ట్ర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి గిరిజన సంప్రదాయాల పద్ధతిలో వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అదే విధంగా పగిడిద్దరాజు గోవింద రాజులను దర్శించుకుని ముక్కులు చెల్లించుకున్నారు. క్యూ లైన్లతో భక్తులు నిండిపోయారు. గంటల తరబడి నిలబడి అమ్మ వార్లను దర్శించుకున్నా భక్తులు.

# మంగపేట మండల కేంద్రం పల్లెలో గుడుంబా కలకలం

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్**





**మంగపేట మార్చి 22: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో చర్చి కాలని ఎస్సి వాడాలో గుడుంబా కలకలం రేపుతున్న కిరాణా షాప్ యజమానులపై వారిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులుకర్నె లాజర్ మాట్లాడుతు పేద ప్రజలను అమాయకులను చేసి గుడుంబా అమ్మకాలతో పేద ప్రజలతో చెలగాటం ఆడుతున్నారు గుడుంబా అమ్మడం వలన తాగి గుడుంబాకు బానిసలు అవుతున్నారు ప్రాణాలు పోతున్నవి వాటితో పాటు గ్రామాలల్లో తక్కువ రేటు ఉండడం వలన యువకులు కూడా గుడుంబాకు బానిసలుగా మారుతున్నారు గుడుంబా అమ్ముతున్నటువంటి కిరాణా షాప్ యజమానులపై చర్యలు తీసుకొని ఎక్స్చేంజి డిపార్ట్మెంట్ తక్షణమే స్పందించి గుడుంబా అమ్మకాలను నిలిపివేయాలి లేని పక్షంలో రమణక్కపేట గ్రామస్తులు పోరాటాలు ఈ సందర్భంగా వారు హెచ్చరించారు యువకులు చిన్నతనములోనే గుడుంబాకు బానిసలు అవుతున్నారు అని యస్ యఫ్ ఐ నాయకులు అన్నారు

# ములుగు అన్నంపల్లి గ్రామంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

**భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు**



**ములుగు మార్చి 22: జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో డాక్టర్ ప్రశాంత్ నేత్రత్వంలో డాక్టర్ ల బృందం డాక్టర్ రవళి, నవీన్, చందన స్టాప్ నర్స్, పవన్,నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం గ్రామంలో విశేష స్పందనను రాబట్టింది. ఈ శిబిరంలో సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసింది. ఈ కార్యక్రమం ద్వారా భూక్య జంపన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతు స్వయంగా శిబిరం నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని, భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాల అభివృద్ధి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మొత్తానికి, ఈ వైద్య శిబిరం ద్వారా భూక్య జంపన్న ప్రజానాయకుడిగా మరోసారి తన ముద్రను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపన్నతో పాటు రాజ్ కుమార్,భూక్య కళ్యాణ్ నాయక్, సతీష్ స్వామి అఖిల్ పోరిక బాలు మంగు గణేష్ పోరిక వంశీ శిరీష్ గ్రామ పెద్దలు యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

ఆలయ సహజత్వానికి ఏ మాత్రం భంగం కలగకుండా ఆగమ శాస్త్రానుసారం అభివృద్ధి పనులు చేట్టాలని సీఎం ఆదేశం ఇప్పటి వరకు పూర్తి అయిన భూసేకరణకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనుల డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు దశల్లో అభివృద్ధి గోదావరి పుష్కరాల ప్రణాళికలకు అనుగుణంగా పుష్కర్ ఘాట్ల నిర్మాణం, అభివృద్ధి పనులు జరగాలన్న సీఎం రేవంత్ రెడ్డి 2027 మార్చి 31 నాటికి తొలిదశ పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచన..



# మాదిగలపై అక్రమ నిందెలు వేసుడు మానుకోవాలి

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ**



**ఏటూరునాగారం మార్చి : 22 జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా ఏటూరునాగారంలో మండల కేంద్రం లో ఎమ్మార్పియస్ ముఖ్యం నాయకుల సమావేశంలో ముఖ్యధితిధిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి హాజరై మాట్లాడుతు ఎంపెల్లి అచ్చిబాబు స్కూల్ స్థలాన్ని ఆక్రమించాడని వస్తున్న వార్తలు అవాస్తమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర జిల్లా కమిటీలు దర్యాప్తులో తెలడం జరిగింది గత కొన్ని సంవత్సరాల క్రితం ఏంపెల్లి చిట్టిబాబు తన సొంత ఇంటి స్థలంను ప్రభుత్వ పాఠశాలకు దహనం చేశాడు. ఆ భూమికి సంబంధించి ఏ ఒక్క గజం భూమి కూడా అక్రమానికి గురి కాలేదని ఎమ్మార్పియస్ నాయకులు తేల్చి చెప్పారు కావాలనే మాదిగ కుటుంబానికి సంబంధించిన వారిని కొంతమంది వ్యక్తులు బూటకపు మీడియా పేరుతోనే వాస్తవాలు తెలియకుండ ప్రచూరిస్తున్నారు మాదిగలు భూ కబ్జా చేసే స్థితిలో లేరు. మాదిగలపై కొంతమంది పడని వ్యక్తులు నిందా ఆరోపనలు చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు గమనించాలి. ఇకనుండి ఎవరైనా దళిత అణగారిన వర్గాల ప్రజలపై లేని పోనీ ఆరోపణలు చేస్తే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ నిరోదిక చట్టం కింద కేసు నమోదు చేయాలని మాట్లాడినారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా మండల నాయకులు డిమాండ్ చేస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఏంపెల్లి శంకర్ మాదిగ ఏంపెల్లి జిల్లా నాయకులు దీపాక సతీష్ మాదిగ పరిదల సతీష్ మాదిగ ఏటూరునాగారం మండల అధ్యక్షులు ఏంపెల్లి జాషువ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గరికపాటి నరసింహారావు తక్షణమే క్షమాపణ చెప్పాలి

**(కేయూ జై భీమ్ న్యూస్)**



పేద విద్యార్థుల అవమానం సహించం గరికపాటి నర్సింహ రావు వ్యాఖ్యలపై కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్చార్జి కోరపల్లి రాజేష్ ఆగ్రహం మధ్యాహ్న భోజనం, గుడ్డు, బట్టలు, పుస్తకాలు ఇస్తే “శోభనం కొడుకు లా మంచం ఎక్కి కూర్చుంటాడు చదువుకుంటే చదువుకోమను, లేకుంటే వెళ్లమను”అని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత అవమానకరమైనవి, అహంకారపూరితమైనవి. పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాలు దానం కాదు వారి హక్కులు.వాటిని అవమానించడం అంటే విద్యార్థుల గౌరవాన్ని తక్కువ చేయడం.కోరపల్లి రాజేష్ దీనిని తీవ్రంగా ఖండిచారు మా భోజనం మా హక్కువిద్యార్థుల గౌరవం మా స్వాభిమానం గరికపాటి క్షమాపణ చెప్పాలి.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలు అమలుకై

**మంగపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివాసి సంఘాల రిలే నిరాహార దీక్షలు చేయుటకు**



**మంగపేట మార్చి 22 : జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలో మన్యసీమ భవనంలో ఆదివారం రోజున మంగపేట మండల అధ్యక్షులు తాటి నాగరాజు అధ్యక్షతన ముఖ్యఅతిథిగ మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య హాజరై మాట్లాడుతూ తహసీల్దార్ పరిధిలోని 23 రెవెన్యూ గ్రామాల ఆదివాసీల భూ సమస్యలు పై స్థానిక ఆదివాసుల పై ఫారెస్ట్ అధికారులు దాడులపై ఆదివాసి గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములను ఫారెస్ట్ లో కలుపుకోవడానికి కందకాలు తీస్తున్నారు షెడ్యూల్డ్ ఏరియాలో ఎలాంటి రైట్స్ చట్టాలు లేని కొంతమంది వలస గిరిజనేతరులకు ఆంధ్ర గిరిజనేతరులు రెవెన్యూ అధికారులకు లంచాలు ఇచ్చి తీసుకొని పట్టా పాస్ బుక్ ఇస్తున్నారు. ఎస్.కె మహమ్మద్ హుస్సేన్, యార్లగడ్డ వెంకట సుబ్బమ్మ, ఎన్టీఆర్ విగ్రహం. ముక్తి రవి, ముక్తి పొట్టి, ముక్తి రాములు, గిరిజన పట్టా భూమిని ఆక్రమించిన విషయం జిల్లా కలెక్టర్ ఆర్ డి ఓ ములుగు తాహసిల్దార్ అనేక సార్లు దరఖాస్తు ఇవ్వడం జరిగింది అయినను గిరిజనులకు ఫలితం లేదు అన్యాయం చేస్తున్నారు ఎందుకు 24/3/2026 రోజున మంగపేట తహసీల్దార్ కార్యాలయం ముందు ఆదివాసీ సంఘాల రిలే నిరాహార దీక్షలు చేయడానికి ఐ రోజు సమావేశం లో నిర్ణయించడం జరిగింది ఇట్టి గిరిజనుల పట్టా భూముల అక్రమంగా భవన నిర్మాణం విగ్రహాలను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమంలో మన్య సీమ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, మన్యసీమ జిల్లా నాయకులు గొప్ప చంద్రకాంత్, తోలేం సుధాకర్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి కోరెం మొగిలి, మన్య సీమ మండల అధ్యక్షులు తాటి నాగరాజు, మన్య సీమ ఉపాధ్యక్షులు పునెం రాములు, ప్రధాన కార్యదర్శి కోమరం రవి, జబ్బ నరేష్, ముక్తి రవి, మన్య సీమ జిల్లా నాయకురలు ఇరుప అరుణ, తోలేం సౌమ్య, మండల నాయకురాలు, నాలి సౌందర్య, వాగబోయిన లావణ్య, పుసం సావిత్రి, కుర్సం జ్యోతి, తదితరులు పాల్గొన్నారు

# రైతు ఉత్సవాలకు బారీగా తరలిన వర్ధన్నపేట రైతులు

**పంటల మార్పిడి - అధిక దిగుబడులపై అవగాహనకు అడుగులు.**
**సీఎం సభకు స్వచ్ఛందంగా బయలుదేరిన రైతులు.**



**మార్చి 22 జైభీమ్ ప్రతినిది: (వరంగల్/వర్దన్నపేట)**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రైతులు ఈ రోజు పెద్ద ఎత్తున సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట వద్ద నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలు మరియు ఆయిల్ ఫామ్ రిఫైనరీ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివెళ్లారు. ఏఈఓ రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ కార్యక్రమానికి రైతులను సమీకరించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద, కట్రియాల, రామోజీ కుమ్మరిగూడెం తండా గ్రామాల నుంచి రైతులు, పార్టీ నాయకులు బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు ఉత్సవాలలో గత రెండు రోజులుగా పంటల మార్పిడి, ఆయిల్ ఫామ్ సాగు ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలపై శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ రోజు కార్యక్రమం చివరి రోజు కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే సభకు హాజరుకావడానికి రైతులు ఉత్సాహంగా బయలుదేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా నాయకుడు మరుపట్ల సాయికుమార్, మైదం బుచ్చి మల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్, ఇల్లంద గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్ర ప్రసాద్, గుంటి కుమారస్వామి, రాజామల్లా రెడ్డి, వెంకటరమణ రెడ్డి, పసునూరి జగన్, మంద భాస్కర్, జోగుల పరిశారములు, దుప్పెల్లి ఏలీయా, పెంచాల హేమలత, అబర్ల నిర్మల, బొమ్మెర పద్మ, ఎద్దు రజిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్‌పై కొత్త రూల్స్

**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**




రాష్ట్రంలో డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే ఇకపై ఆన్లైన్ పరీక్షలో ఉత్తీర్ణత కావలసి ఉంటుంది. ఈ విధానం ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందని రవాణా శాఖ ప్రకటించింది (లెర్నర్ లైసెన్స్ రిజిస్ట్రేషన్) కు దరఖాస్తు చేసే ముందే అభ్యర్థులు ఆన్లైన్లో రోడ్డు భద్రత కు సంబంధించిన పాఠాలు విని పరీక్ష రాయాలి. ఇందులో ఉత్తీర్ణులై, సర్టిఫికెట్ నెంబర్ పొందిన తరువాతనే (లెర్నర్ లైసెన్స్ రిజిస్ట్రేషన్) స్లాట్ బుక్ చేసుకోవాలి

# తుడుందెబ్బ సమావేశాలకు వెళ్తున్న ఆదివాసీలను అక్రమ అరస్ట్ చేసిన మహబాద్ పోలీసు శాఖ ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ అసలు ఉందా? లేదా?

**తాడ్వాయి మార్చి 22: జైభీమ్ న్యూస్**

ఈరోజు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ రాష్ట్ర కమిటీల తేదీ:11/03/2026 మేడారం డిక్లరేషన్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల్లో 18 జిల్లా కమిటీలు,175 మండల కమిటీలు 2000 గ్రామ కమిటీల నిర్మాణం చేయడంలో భాగంగా తేదీ: 15 /3 / 2026న ములుగు జిల్లా కమిటీని పూర్తిచేసుకుని రెండవ దఫలో తేదీ 22/3/ 2026 న మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం చేయడంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో వీరభద్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి వెళ్లే క్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ఆదివాసి కళా సమితి రాష్ట్ర నేత యునేని మధు విద్యార్థి నేత గొంది రాకేష్ ల ను పోలీసులు మార్గం మధ్యలో అడ్డుకొని మీకు అనుమతి మీటింగ్ కి వెళ్లే అనుమతి లేదని పై నుండి ఆర్డర్ అని అడ్డుకొని పోలీస్ స్టేషన్ కి తరలించి అక్రమ అరెస్టు చేసి బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు అనంతరం అరెస్టు అయిన రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవిలు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామిక దేశమా ప్రజాస్వామ్య పాలన ఈ రాష్ట్రంలో నడుస్తుందా పాకిస్తాన్ లో ఉన్నామ తెలంగాణలో ఉన్నామా అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని అన్నారు.జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం కేవలం 50 నుంచి 60 మందితో జరిగే సమావేశాలను కూడ జరగనివ్వకుండా లంబాడీలు కుట్రలు చేస్తుంటే ఆ కుట్రలను పసిగట్టి ప్రజాస్వామ్య హక్కులను ప్రాథమిక హక్కులను స్వేచ్ఛ హక్కులను భంగం కలగకుండ చూడాల్సిన ప్రభుత్వం ఇంటలిజెన్స్, పోలీస్ శాఖ ఏకంగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్న దాన్ని కురవి పోలీస్ లు వెళ్ళి క్యాన్సల్ చేసి తుడుందెబ్బ మీటింగ్ కి ముందుగా మేము దరఖాస్తు చేసుకున్న ప్రకారం అనుమతి ఇచ్చి మళ్ళీ పోలీస్ లు పర్మిషన్ లేదని మా ప్రజాస్వామిక హక్కులను పోలీస్ శాఖ తన ఆధీనంలోకి తీసుకొని తుడుం దెబ్బ నేతలను తాడ్వాయి పోలీస్ స్టేషన్లో గూడూరు పోలీస్ స్టేషన్ లో కురవి పోలీస్ స్టేషన్ లో ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రజా స్వామ్య వ్యతిరేక చర్య అని అన్నారు. దీనిని పోలీస్ శాఖ పునర ఆలోచన చేయాలని అన్నారు. మాకు సమావేశాలు పెట్టి మా తుడుం దెబ్బ నిర్మాణాలు చేసుకునే హక్కు కూడ మీరే నిర్ణయం చేస్తే ఇక దీనికి ప్రజాస్వామ్యం అని పేరు ఎందుకని అన్నారు ఇది ప్రజా ప్రభుత్వము నా లంబాడా ప్రభుత్వము అని వీరుచుకుపడ్డారు. ప్రభుత్వ యంత్రాంగం చేతుల మీద నడుస్తుందా లేక లంబాడ రాజకీయ కుట్రలు చేసే నాయకుల చేతిలో ప్రభుత్వాలు నడుస్తున్నాయ సమాధానం చెప్పాలని అన్నారు. ఆదివాసి ప్రాంతంలో భద్రాచలంలో పక్కా రాష్ట్రము వ్యక్తి కర్ణాటక సేవాలాల్ జయంతి వేడుకలు జరుపుతుంటే ఆదివాసి సంఘాలు వ్యతిరేకించిన గాని లంబాడీల పక్షాన చేరి దగ్గర ఉండి పోలీస్ శాఖ ఉత్సవాలు జరుపుతుంది. కోయల ఇలవేల్పు కురవి మల్లన్న సన్నిధిలో ఆదివాసీలు సమావేశం జరుపుకుంటే ఎందుకు పోలీస్ లు భద్రత ఇవ్వలేకపోతున్నారో సమాధానం చెప్పాలి అన్నారు. మొత్తం మీద లంబాడాల ఆధిపత్యం రాష్ట్రంలో చెలరేగిపోతుందని లంబాడీల వికృత చేస్తలే ప్రజాస్వామ్య వ్యవస్థ ముందు గెలుస్తున్నాయని కనీసం మీటింగ్ పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అంటే ఇక ఆదివాసీల రిజర్వేషన్ల దోపిడి భూముల దోపిడి విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో దోపిడి ఇంకా ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు ఆదివాసి సమాజం ఇప్పటికైనా గాని మేలుకోవలసిన అవసరం ఉందని లంబాడీల తొలగింపు కు వైపు ప్రతి గూడెం కదలవలసిన అవసరం ఉందని అన్నారు రాజకీయ పార్టీల కావాల్సింది లంబాడీల ఓట్లని లంబాడీల ఓట్లు అధికంగా ఉన్నాయి కాబట్టి వారి ఆదివాసీలు అంటే చులకన అని అన్నారు అన్నింటికీ లెక్కలు తేలుస్తామని లెక్కలు తేల్చుడానికే రాష్ట్రవ్యాప్త తుడుం దెబ్బ ఉద్యమ నిర్మాణం జరుగుతుందని నేతలు పేర్కొన్నారు వికృత చేష్టలు వెకిలి నవ్వులు లంబాడ దురహంకారం అన్నిటికీ ఫుల్ స్టాప్ పెట్టే రోజు త్వరలో తుడుం దెబ్బ చూపిస్తుందని అన్నారు అతి త్వరలో మహబూబాబాద్ జిల్లా కమిటీ తేదీని మళ్లీ ప్రకటించనున్నట్టు రాష్ట్ర కమిటీ పేర్కొంది ఇప్పటికే లంబాడీలు ఎస్టీలు అని సుప్రీం కోర్టు కి నోటీసులు పంపుతూ 1900 సంవత్సరం నుండే లంబాడీలు ఎస్టీ లు అని ఆదివాసి స్పెషల్ లీవ్ పిటిషన్ కొట్టిపారేయాలని రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచి తన నిజ స్వరూపం ఏంటో బయట పెట్టింది అన్నారు రాజకీయ పార్టీ లు అన్ని జై సేవలాల్ అంటూ లంబాడీ ఊడిగం చేస్తున్న సందర్భం లో ఆదివాసీలు తన నెల ను నమ్ముకొని యుద్ధం కి సిద్ధం అవ్వాలని పిలుపునీచారు దీనిలో ఆదివాసి కళా సమితి నేతలు యునేని మధు విద్యార్థి నేత గొంది రాకేష్ లు ఉన్నారు



# జలమే జీవం... ప్రతి నీటి చుక్కలోనే జీవరాశి భవిష్యత్తు!

**నీటి సంరక్షణే సమాజానికి పరమాధారం.**
**నీటి ప్రతి చుక్క జీవనానికి వెలుగు చుక్క.**
**మీరు ఉంటేనే జీవం కాపాడితేనే భవితం.**
**వర్ధన్నపేటలో జల దినోత్సవ చైతన్యం**




**మార్చి 22 జైభీమ్ ప్రతినిది: (వరంగల్ / వర్ధన్నపేట)**

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ప్రజల్లో నీటి విలువపై కొత్త చైతన్యాన్ని నింపింది. "జలమే జీవం... భవిష్యత్తు తరాలకు నీటి బాటలు వేయాలి" అనే సందేశంతో జరిగిన ఈ కార్యక్రమం గ్రామస్థులను ఆకట్టుకుంది. జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భూమిపై ప్రతి జీవి ఉనికికి నీరు అనివార్యమని స్పష్టం చేశారు. మానవులు, పశువులు, పక్షులు, సూక్ష్మజీవుల వరకు జీవవైవిధ్యం నిలవాలంటే నీటి వనరుల సంరక్షణ అత్యవసరమని పేర్కొన్నారు.

**నీరు లేక జీవం లేదు... జీవనాధారం జలమే**

మనిషి శరీరంలో సుమారు 60 శాతం నీటే ఉండటం, వ్యవసాయం నుండి పరిశ్రమల వరకు ప్రతి రంగం నీటిపైనే ఆధారపడటం ఈ సందర్భంగా ప్రస్తావించారు. పంటల పండింపులోనూ, ఆహార ఉత్పత్తిలోనూ నీటి పాత్ర కీలకమని తెలిపారు.

**అధిక వినియోగం... పెరుగుతున్న సంక్షోభం**

ప్రస్తుత కాలంలో నీటి వృథా వినియోగం, భూగర్భ జలాల అధిక వినియోగం కారణంగా నీటి కొరత తీవ్రరూపం దాలుస్తోందని అధికారులు హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నీటిని ఆదా చేయడం తమ బాధ్యతగా భావించాలని సూచించారు.

**ర్యాలీలు - సాంస్కృతిక కార్యక్రమాలతో చైతన్యం**

గ్రామంలో నిర్వహించిన ర్యాలీలు, రంగోలి ముగ్గులు, కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళారూపాల ద్వారా నీటి విలువను ప్రజలకు చేరవేశారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**నీటి సంరక్షణకు చర్యలు**

ఇంకుడు గుంతల ఏర్పాటు ద్వారా భూగర్భ జలాల పెంపువర్షపు నీటి సేకరణ విధానాల అమలు, నీటి వృథా నివారణపై అవగాహన మిషన్ భగీరథ ద్వారా శుద్ధి చేసిన తాగునీటి వినియోగం. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో నీటి శుద్ధి విధానాన్ని ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సునీత, తహసీల్దార్ విజయసాగర్, ఎంపీడీవో వెంకటరమణ, సర్పంచ్ సునీత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్ బాల్ పోటీలకు కేయూ మహిళా జట్టు ఎంపిక



**హన్మకొండ, 22 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం క్రీడా మండలి ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి నిర్వహించనున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ (మహిళలు) పోటీలకు కాకతీయ విశ్వవిద్యాలయ జట్టు ఎంపికైంది. ఈ పోటీలు కేరళలోని ఎంజీ యూనివర్సిటీ, కొట్టాయం వద్ద మార్చి 22 నుండి 26 వరకు జరుగనున్నాయి. ఈ జట్టులో మొత్తం 16 మంది క్రీడాకారిణులు చోటు దక్కించుకున్నారు. ఎంపికైన వారిలో ఎం. త్రివేణి, బి. మీనాక్షి, బి. కావ్య, జి. ఇశ్వర్య, బి. నందిని, బి. రాహేలు, కె. శిరీష, డి. సాయి ప్రసన్న, పి. శ్రీలత, బి. సౌమ్య, డి. పూజిత, జి. వెన్నెల, బి. నాగజ్యోతి, డి. వైష్ణవి, యు. సంజన, జె. మహేశ్వరి ఉన్నారు. ఈ క్రీడాకారిణులు టీజీఎస్‌డబ్ల్యూర్డీసీ వరంగల్ వెస్ట్, కోతగూడెం, ఖమ్మం, కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని యూసీపీ ఈ, యూసెట్, వీసీపీ ఈ బొల్లికుంట, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట తదితర కళాశాలలను ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జట్టుకు హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె. మధుకర్ కోచ్-కమ్-మేనేజర్‌గా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అధికారులు జట్టుకు శు భాకాంక్షలు తెలియజేస్తూ, పోటీలలో ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు.

# డ్రంకెన్ డ్రైవ్, లైసెన్స్ కేసులపై ప్రత్యేక డ్రైవ్ - లోక్ అదాలత్‌లో పరిష్కారం

**వరంగల్, 22 మార్చి 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్ వంటి కేసులపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. గత కొంతకాలంగా నమోదైన కేసుల్లో వాహనాలను సీజ్ చేయడంతో పాటు పలువురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ కేసులను పరిష్కరించేందుకు మార్చి 23 నుండి 28 వరకు హన్మకొండ 2వ తరగతి కోర్టులో నిర్వహించనున్న నేషనల్ లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలని పోలీసులు సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో హాజరయ్యే వారికి తక్కువ జరిమానాతో కేసులు ముగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసుల్లో ఉన్నవారు ఆధార్, వాహన పత్రాలు, లైసెన్స్ కేసుల వారు ఆధార్‌తో పాటు లైసెన్స్ దరఖాస్తు రశీదు, మైనర్ డ్రైవింగ్ కేసుల్లో ఉన్నవారు బర్త్ సర్టిఫికేట్ లేదా ఎస్ఎస్సి మెమో తీసుకురావాలని సూచించారు. ఇక 2020 నుండి 2024 మధ్య వివిధ కేసుల్లో సీజ్ చేసిన ద్విచక్ర వాహనాలను సంబంధిత పత్రాలతో కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి తిరిగి పొందవచ్చని తెలిపారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న మాట్లాడుతూ, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ముఖ్యంగా డ్రంకెన్ డ్రైవ్ మరియు మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులు ఉన్నవారు లోక్ అదాలత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ జరిమానాతో కేసులను ముగించుకోవాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రత కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# బడ్జెట్‌లో కోత తో దళితులకు ద్రోహం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**హనుమకొండ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవిపిఎస్ జిల్లా కమిటీఆధ్వర్యంలో ప్రభుత్వ బడ్జెట్ పత్రాల దగ్ధం**

**బడ్జెట్‌లో చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ ఊసేలేదు**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్**



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర అసెంబ్లీలో మల్లు భట్టి విక్రమార్క 3.24.254కోట్ల రూ. లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో భారీ కోత విధించి దళితులకు ద్రోహం చేశారని ఆ బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ డిమాండ్ చేశారు.బడ్జెట్ ని సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ పత్రాలను కెవిపిఎస్ కార్యకర్తలు దగ్ధం చేశారు దళితులకు ద్రోహం చేసిన ప్రభుత్వం విధానాన్ని నశించాలి చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను అమలు చేయాలి అని పెద్దపెట్టున నినాదాలు చేశారు అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద సంపత్ మాట్లాడుతూ గత 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో 40వేల కోట్ల రూ.లు కేటాయించిన ప్రభుత్వం 2026- 27 బడ్జెట్లో కేవలం 11.784 కోట్ల రూ లు మాత్రమే కేటాయించి గత బడ్జెట్ కంటే 70 శాతం నిధులు తగ్గించారని తద్వారా దళితులకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు. ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిన చేవెళ్ల ఎస్సి ఎస్టీ డిక్లరేషన్ గురించి బడ్జెట్ లో ఊసెత్త లేదని దళితులను మోసగించిన తీరుపై రాష్ట్రవ్యాప్త నిరసన ఆందోళనలు చేపడుతామని చెప్పారు. దళితుడు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనే దళితులను మోసగించిందని బడ్జెట్లో దళిత సంక్షేమానికి ప్రభుత్వ కేటాయింపులకు విడుదలకు ఖర్చుకు మధ్యన ఏమాత్రం పొంతన ఉండటం లేదని విమర్శించారు గత బడ్జెట్ లో 40 వేల కోట్ల రూపాయలు కాగితాల్లో కేటాయించి 19 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి అందులో 14 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసినట్లు చూపించారని చెప్పారు.9 శాఖలు నయా పైసా ఖర్చు చేయలేదని విమర్శించారు. 2026-27 సంవత్సరానికి ఆర్థిక సంవత్సరానికి 11784కోట్ల రూ. లు కేటాయించారని చెప్పారు. ఎస్సి ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ఎక్స్ గ్రేషియోలు వేలాది మంది కి బాధితులకు బడ్జెట్ లేమితో అందలేదన్నారు కులాంతర వివాహితుల ప్రోత్సాహకాలు రెండేండ్లుగా పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు.మొత్తం ఎస్సీ సంక్షేమం పైన ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. బడ్జెట్లో ప్రతి ఏట అంకెలు మాత్రమే ఉంటున్నాయని అవి ఖర్చుకు నోచుకోకపోవడంతో దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం దక్కట్లేదన్నారు విద్యార్థులు తీవ్ర స్వస్థత గురికావడం ఆత్మహత్యలు జరగడం పరిపాటిగా మారిందన్నారు హాస్టల్ అద్దె భవనాల కిరాయిలు చెల్లించకపోవడం, బెస్ట్ అవైలే బుల్ స్కూల్ పిల్లలకు బడ్జెట్ ఇవ్వకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను నానా రకాలుగా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.రాజీవ్ యువశక్తి పథకం క్రింద 16 లక్షల మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ప్రభుత్వం 6000కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు అవి ఏమాత్రం సరిపోవు అన్నారు ఎస్సీ జనాభా 18% ఉండగా ప్రభుత్వ కేటాయింపులు జనాభా దామరక్ష ప్రకారంగా లేవన్నారు గత మూడేళ్ల కాలంలో కేటాయించిన బడ్జెట్ పెట్టిన ఖర్చు మొత్తం దళితుల బడ్జెట్ పై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దళితుల బడ్జెట్ ను భారీ కోత విధించడానికి తీవ్రంగా ఖండిస్తు దళితుల కోసం అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు దళితుల బడ్జెట్ని కోత విధించడం అంటే తడి గుడ్డతో దళితుల గొంతు కోయడమేనని విమర్శించారు. తక్షణమే ఆ బడ్జెట్ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కులాంతర వివాహాల వేదిక జిల్లా కన్వీనర్ ఇస్లావత్ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు నాలగిరి కొమురయ్య నాలగిరి,గుర్రం రమేష్, కోడే పాక సదయ్య, అయితే మారుతి, మాండవ రాజ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి స్మారక వారోత్సవాలు జయప్రదం చేయండి





**పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**(కేయూ జై భీమ్ న్యూస్)**

భారత జాతీయోద్యమ వీరులైన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి 30 వరకు స్మారక వారోత్సవాలను ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విస్తృతంగా నిర్వహించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు పిలుపునిచ్చారు. ఆదివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) వరంగల్- హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95 వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని కోరుతూ కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు నుండి రెండవ గేటు వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడించి, దేశ విముక్తి కోసం నూనుగు మీసాల నవ యవ్వన వయస్సులో ఉరికాంభాన్ని ముద్దాడి ప్రాణ త్యాగాలు చేసిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట తెగువను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థి ,యువత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం, సామ్రాజ్యవాద కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికా చేతిలో కీలుబొమ్మగా మారి దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ వాళ్ళు ఈస్ట్ ఇండియా కంపెనీ పేరుతో భారతదేశాన్ని దోచుకుంటే నేడు భారత పాలకుల సహకారంతో స్వదేశీ ,విదేశీ పెట్టుబడిదారి కార్పొరేట్ కంపెనీలు దేశ సంపదను లూటీ చేస్తున్నారని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వలన కుల,మత విద్వేషాలు, ఆర్థిక అసమానతలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని పూర్తిగా విస్మరించి కేవలం 8.23% నిధులు మాత్రమే కేటాయించడం చాలా దుర్మార్గమని తీవ్రంగా ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో విశ్వవిద్యాలయాలకు తక్కువ నిధులు కేటాయించి విద్యా ప్రమాణాలను, విశ్వవిద్యాలయాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 95 వర్ధంతి సందర్భంగా మార్చి 23 నుండి 30 వరకు విద్యాసంస్థల్లో విస్తృతంగా సభలు, వ్యాసరచన పోటీలు, ఫోటో గ్యాలరీలు, కాగడాల ప్రదర్శనలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. వరంగల్- హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, యూనివర్సిటీ నాయకులు వంశీ,అశోక్ నాయక్, అనిల్, అరుణ్, వీరన్న, మాన్ సింగ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శాఖలో పరిపాలన అధికారులుగాలుగా పదోన్నతులు పొందిన వారిని ఘనంగా సన్మానించిన హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్



**(హనుమకొండ జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు జే ఎ సి చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్ జి ఓస్ భవన్ లో ఉమ్మడి జిల్లా నుంచి పరిపాలన అధికారులుగా పదోన్నతులు పొందిన కూడికల వేణు.గోపాల్,రమణ ,రామాంజనేయులు,యుగంధర్, రవి కుమార్,గౌస్ పాష,అఫ్జల్ ఖాన్, రాజేంద్ర ప్రసాద్,శ్రీనివాస్, అలీం మొదలగు వారిని ఉద్యోగ సంఘాల నేతలు ఘనంగా సన్మానించడంజరిగింది. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వైద్య శాఖలో సూపరింటెండెంట్ నుంచి అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా ఎక్కువ మందికి పదోన్నతులు రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు. పదోన్నతులతో వివిధ జిల్లాలకు వెడుతున్న అందరూ కూడా వెళ్ళిన చోట మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని,జిల్లా.అధికారులకు ,ఉద్యోగులకు, ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని పేర్కొన్నారు. పదోన్నతులు పొందిన వారందరూ కూడా టీఎన్జీవో సభ్యులే అని పేర్కొన్నారు. కార్యదర్శి బైరి సోమయ్య మాట్లాడుతూ పదోన్నతులు పొందిన వారందరికీ హనుమకొండ జిల్లా టీఎన్జీవో పక్షాన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నేతలు రాము నాయక్, లక్ష్మీప్రసాద్, హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ కత్తి రమేష్,జిల్లా నేతలు నాగరాజు,సలీం, ఆకుల రాజమౌళి, బింగి సురేష్,రాజీవ్,అనిల్ రెడ్డి,శ్రీనివాస్,ప్రణయ్, పృథ్వీ,కృష్ణ,నవీన్,శివ,కుమారస్వామి, మెహబూబ్ ,రాజు, మల్లేశం,సిద్దార్థ,రాజేందర్, తిరుపతి ,సాంబయ్య,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అక్రమ అరెస్ట్ చేస్తే తుడుందెబ్బ ఉద్యమం ఆగదు

**ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర**



**మంగపేట మార్చి 22 : జైభీమ్ న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలం గంపొనీగూడెం ఎస్టీ కాలనిలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్ అధ్యక్షుతన సమావేశం ఏర్పాటు చేయగ ముఖ్యధితిగా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు నల్లేబోయిన లక్ష్మణ్ దొర హాజరై మాట్లాడుతు మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణాల భాగంగా డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ గారిని మరియు సహ చర రాష్ట్ర కమిటీ నాయకులు జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పోడెం బాబు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము .వీరిని వెంటనే విడుదల చేయాలి. ఈ చర్య ప్రత్యక్షంగా పరోక్షంగా లంబాడీల యొక్క కుట్రలో భాగంగా జరుగుతున్నటువంటి కుట్ర...తుడుం దెబ్బ ఉద్యమకారుల పైన ఉద్యమాల పైన చేస్తున్నటువంటి దౌర్జన్యాలను తీవ్రంగా ఖండిస్తున్నము ఇలాంటి కుట్రలు కుతంత్రాలతో తుడుందెబ్బ ఉద్యమాన్ని అణిచివేసే ప్రసక్తి లేదు.ఇలానే కుట్ర దారుల యొక్క కుట్రలు ఆదివాసి ఉద్యమాల పైన నిర్బంధాన్ని పోలీసు యంత్రాంగం మోపే ప్రయత్నం చేస్తే రాష్ట్రాన్ని అగ్నిగుండంలా మార్చే శక్తి తుడుం దెబ్బ ఉద్యమానికి ఉద్యమకారులకు ఉందని హెచ్చరికలు జారీ చేస్తున్నాము. ఇది ఆ ప్రజా సమీకమైన చర్య పోలీసులు వెంటనే డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ని సహచర ఉద్యమకారులను జాతీయ కమిటీ ఉపాధ్యక్షులు పోడెం బాబును వదిలిపెట్టి మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణానికి సహకరించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము తుడుందెబ్బ జిల్లా ములుగు అధ్యక్షులు నల్లెబోయిన లక్ష్మణ్ దొర తుడుందెబ్బ మంగపేట మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్. ప్రధాన కార్యదర్శి కోరేం మొగిలి. ఈసాల భాగ్యరాజు. ఎట్టి రవి. చాట్ల నాగేష్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాలిడేషన్ యాక్ట్ రద్దు చేయాలి

**మార్చి 25న కలెక్టరేట్‌ల ముందు పెన్షనర్ల నిరసనకు పిలుపు**




**వరంగల్ / జై భీమ్ న్యూస్ :**

"వాలిడేషన్ యాక్ట్"కు వ్యతిరేకంగా ఈ నెల 25వ తేదీన దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాల ముందు నిర్వహించనున్న నిరసన ప్రదర్శనలను విజయవంతం చేయాలని పెన్షనర్లకు పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు మేరకు, పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నిరసనలు చేపట్టబడుతున్నాయి. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కూడా భారీ స్థాయిలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఎస్‌జిపిటి) రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వెలిశోజు రామ మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్రు సుధీర్ బాబు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా 22-03-2026న వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల సమావేశ మందిరంలో జిల్లా సీనియర్ ఉపాధ్యక్షురాలు ఎ. వనజ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వెలిశోజు రామ మనోహర్, కర్రు సుధీర్ బాబు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, పెన్షనర్లను 01-01-2026కు ముందు మరియు తరువాత రిటైర్ అయినవారిగా విభజించి, వారికి రావలసిన పీఆర్సీ, డీఆర్ తదితర అంశాలలో వివక్ష చూపే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం మార్చి 25న "వాలిడేషన్ యాక్ట్"ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపజేసిందని విమర్శించారు. ఈ యాక్ట్ రద్దు చేసే వరకు పెన్షనర్లు సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సాంబయ్య కార్యకలాపాల నివేదికను, ఆర్థిక కార్యదర్శి యన్. సదానందం ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టగా, సుదీర్ఘ చర్చ అనంతరం వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో అసోసియేటెడ్ అధ్యక్షులు పెట్లోజు పరమేశ్వర్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, రిటైర్డ్ హెచ్ఓడీలు డా. వెంకటనారాయణ, డా. అల్లం వేణు మాధవ్, బత్తుల సత్యనారాయణ, కందుకూరి కృష్ణమూర్తి, వేల్పుల రవీందర్, కె. మధుసూదన్ రావు, వీరాస్వామి, కె. కృష్ణ కుమార్, బొమ్మ రఘుపతి, కె. సుధాకర్, జి. నరసింహ రాములు, రవి కుమార్, జడల చంద్రశేఖర్, ఆర్.వి. చలం తదితరులతో పాటు సుమారు 70 మంది పెన్షనర్లు పాల్గొన్నారు. చివరగా జిల్లా కమిటీ సభ్యులు కె. కుమార స్వామి వందన సమర్పణ చేశారు. మార్చి 25న జరిగే నిరసన కార్యక్రమంలో ప్రతి పెన్షనర్ పాల్గొని తమ హక్కుల సాధన కోసం సంఘటితంగా ముందుకు రావాలని నాయకులు పిలుపునిచ్చారు.



# బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం

### కాంగ్రెస్ బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు, హామీల అమలుపై ప్రశ్నలు

**హసన్ పర్తి, 22 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సమావేశం మొత్తం ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి, ఆగ్రహావేశాలతో సాగింది. సమావేశంలో మాట్లాడిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను “డొల్ల బడ్జెట్”గా అభివర్ణిస్తూ, ప్రజలను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఘనంగా ప్రచారం చేసిన “ఆరు గ్యారంటీలు” ఇప్పటికీ అమలు దశలోకి రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు పేరుతో కాలం గడుపుతూ, ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తామని చెప్పినా, ఆ హామీ అమలుపై ఇప్పటికీ స్పష్టత లేదని విమర్శించారు. అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించకపోవడం తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. యువ వికాసానికి ప్రభుత్వం ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడ్డారు. కౌలు రైతుల సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతుబంధు పథకం అమలు లేకపోవడంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గత బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి కోత విధించడం సామాజిక



న్యాయానికి విరుద్ధమని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి కోసం సుమారు రూ.3.85 లక్షల కోట్లు ఖర్చు చేసి పలు కీలక ప్రాజెక్టులను పూర్తి చేశామని నాయకులు గుర్తు చేశారు. వరంగల్ హెల్త్ సిటీ కోసం రూ.1500 కోట్లతో 24 అంతస్తుల భవనం నిర్మాణం చేపట్టామని, దేవాదుల ప్రాజెక్టుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసి పూర్తి చేశామని తెలిపారు. అలాంటి అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీలో ప్రాంతీయ సమస్యలు ప్రస్తావించేందుకు స్థానిక ఎమ్మెల్యేలకు సరైన అవకాశం లేకుండా పరిస్థితి ఉందని, మంత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో సమస్యలు లేవనెత్తితే వెంటనే సమాధానాలు వచ్చేవని, ఇప్పుడు ఆ వ్యవస్థ పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మంజూరైన రోడ్లకు ఇప్పటికీ నిధులు విడుదల చేయడం లేదని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. ఒకప్పుడు కాంట్రాక్టర్లకు పనుల కోసం పోటీ ఉండేదని, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని వ్యాఖ్యానించారు. ఎస్‌డీఎఫ్ నిధుల కేటాయింపులో కూడా రాజకీయ పక్షపాతం చూపుతున్నారని, కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు మాత్రమే నిధులు ఇస్తున్నారని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు బండి రజిని కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం రోజురోజుకూ తగ్గుతోందని తెలిపారు. అభివృద్ధి విషయంలో స్పష్టమైన దిశా నిర్దేశం లేకపోవడం వల్ల రాష్ట్రం వెనుకబడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని, బీఆర్ఎస్ పార్టీనే ప్రజలకు ప్రత్యామ్నాయం అని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పావుశెట్టి శ్రీధర్, జిల్లా నాయకులు సంఘాల విక్టరీ బాబు, మాజీ ఎర్రగట్టు దేవస్థానం చైర్మన్ చింత లక్ష్మణ్, మాజీ పాక్స్ చైర్మన్ జక్కు రమేష్, అలాగే వెంకటేశ్వర్లు, రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష గులాబీలతో భద్రకాళీ అమ్మవారికి మహా పుష్పార్చన

**వరంగల్, 22 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**



వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నాల్గవ రోజుకు చేరుకున్న ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం కల్పోక్త విధానంలో విశేష జప, హోమ, అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష గులాబీ పూలతో లక్షపుష్పార్చన నిర్వహించి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. తదనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ లక్షపుష్పార్చన కార్యక్రమానికి కరీంనగర్‌కు చెందిన మైనింగ్ వ్యాపారవేత్తలు డా. శ్రీనివాస్ -- బాల జననీ దంపతులు సహకరించారు. ఆదివారం కావడంతో సుదూర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సత్వర దర్శన ఏర్పాట్లను దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్త తొనుపునూరి వీరన్నలు పర్యవేక్షించారు. రామల సునీత, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ, వసంత నవరాత్రి ఉత్సవాలను భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని విజయవంతం చేస్తున్నారని తెలిపారు. ఆలయ పరిధిలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని, రోజువారీ ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే భక్తులు నియమ నిబంధనలు పాటిస్తూ, శాంతి భద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎంఆర్ఆఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేసినా ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీరెడ్డి



**(పాలకుర్తి జై భీమ్ న్యూస్)**

నేడు పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మంది లబ్ధిదారులకు మంజురైనా రూ.విలువైన సీఎంఆర్ఆఫ్ చెక్కులను పంపిణి చేసినా..గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి యశశ్విని ఝాన్సీ రేడ్డి. సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్బంగా ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూ.. వివిధ రకాల వ్యాధులకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదారంగా ఆర్థిక సహాయం అందించగా అండగా నిలుస్తున్నామని తెలిపారు,సీఎంఆర్ఆఫ్ పేద ప్రజలకు ఆర్థిక చేయుత ఇస్తుందని అని,గతంతో పోలిస్తే ప్రస్తుతం సీఎం సహాయనిధి ఎంతో వేగంగా అందుతోందని అన్నారు,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రజలందరూ సీఎంఆర్ఆఫ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి వెంట ఈ కార్యక్రమంలో.. మండల అధ్యక్షుడు,బ్లాక్ అధ్యక్షుడు ప్రజా ప్రతినిధులు,వివిధ గ్రామల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హన్మకొండ, 22 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లాలోని ఆత్మకూరు మండలం తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదివారం సంద ర్శించి పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని 10వ, 8వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి, వారి చదువు ప్రగతిని, పరీక్షలకు సన్నద్ధతను గురించి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలని సూచించారు. అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేక అధికారి వాసవి కలెక్టర్‌కు వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దోచుకునేందుకు పంచుకునేందుకే బడ్జెట్ :తంపుల మోహన్



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజాకంటకమైందని, లోపబూయిష్టమైందని, అంకెల గారడి చేశారే తప్ప ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ లేదని బిఆర్ఎస్ మండల కన్వీనర్ తంపుల మోహన్ అన్నారు.ఆదివారం ఐనవోలు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాల యంలో మండల కన్వీనర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు ఓటు వేసినందుకు వెన్నుపోటు పొడిచారు బడ్జెట్లో విషయం లేదు, విజన్ లేదు సరుకు లేదు, ఇది బోగస్ బడ్జెట్. సామాన్య ప్రజలకు పెట్టుబడిదారులకు, మార్కెట్ కు విశ్వాసం కల్పించడంలో ఫెయిల్ అయ్యింది.దళిత బందును దళితులకు దూరం చేశారు.మహిళలకు మహాలక్ష్మి పథకం అని మోసం, రైత్తన్నలకు రైతుభరోసా అని దగా, విద్యార్థి యువతకు నిరుద్యోగ భృతి అని రెండు లక్షల ఉద్యోగాలని, స్కాలర్షిప్ అని దొకా, సబ్బండా వర్గాలకు ద్రోహం చేసిందని అన్నారు.ఈకార్యక్రమంలో తక్కలపెల్లి చందర్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్,సర్పంచులు గడ్డం రఘువంశీ సర్పంచుల ఫోరమ్ కన్వీనర్,ఎస్కే ఉస్మాన్ ఆలీ, గుండేటి ఏలీయా, బర్ల వాణి రవికుమార్, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్, తాటికాయల కుమార్, కాటబోయిన అశోక్, మునిగాల సమ్మయ్య,తండ వెంకన్న, కొత్తూరి రాజు, దుప్పెలి రాజు బండ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవంజీ దీప్తి స్వగ్రామంలో సంబరాలు




**జై భీమ్ న్యూస్ /పర్వతగిరి మార్చి 22**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన ఇంటర్నేషనల్ పారా అథ్లెటిక్ ఛాంపియన్ ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లో జరిగిన 24వ జాతీయ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ 2026 పోటీల్లో దీప్తి పరుగు పందెంలో బంగారు పతాకాన్ని సాధించారు. 57.75 సెకన్ల వ్యవధిలో నిర్ణీత గమ్యాన్ని చేరుకొని రాష్ట్రం నుంచి బంగారు పతకాన్ని పొందారు.శనివారం కళింగ స్టేడియంలో పతకాన్ని అందుకున్న సందర్భంగా స్వగ్రామం కల్లెడ గ్రామంలో స్థానిక సర్పంచ్ తక్కలపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.దీప్తి స్వగ్రామనికే కాకుండా దేశానికే గర్వకారణంగా నిలిచారని గతంలో కూడా ప్రపంచ స్థాయిలో తాను సత్తా చాటిందని కోనియాడారు.. గ్రామస్తులు అంతా దీప్తి తల్లిదండ్రులును కలిసి అభినందించారు.భవిష్యత్తులో ఒలింపిక్స్ లో గోల్డ్ మెడల్ సాదిస్తుందని గ్రామస్తులు ఆశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు

### టీడీఆర్ వినియోగంపై కొత్త మార్గదర్శకాలు
### రియల్ ఎస్టేట్ రంగానికి ఊతం

**హైద్రాబాద్, 22 మార్చి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణాభివృద్ధిని మరింత ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దేందుకు భవన నిర్మాణ నియమాల్లో కీలక మార్పులు చేపట్టింది. ముఖ్యంగా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయడంతో రియల్ ఎస్టేట్ రంగంలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ నిర్ణయాలు నగరాల్లో నిర్మాణ కార్యకలాపాలను నియంత్రితంగా విస్తరించడమే కాకుండా మౌలిక వసతుల అభివృద్ధికి కూడా తోడ్పడతాయని అధికారులు తెలిపారు. కొత్త నిబంధనల ప్రకారం, 21 మీటర్లకు పైగా ఎత్తు కలిగిన భవనాలను హై రైజ్‌గా గుర్తించనున్నారు. అలాగే 750 నుండి 2000 చదరపు మీటర్ల మధ్య ఉన్న ప్లాట్లలో 18 నుండి 21 మీటర్ల ఎత్తు గల భవనాల నిర్మాణంలో టీడీఆర్ వినియోగాన్ని తప్పనిసరి చేశారు. దీని ద్వారా మధ్యస్థాయి ప్రాజెక్టుల్లో కూడా నియంత్రిత అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. నాన్ హై రైజ్ భవనాలకు సంబంధించి ప్రభుత్వం సెట్‌బ్యాక్‌లలో సడలింపులు ఇచ్చింది. మరోవైపు హై రైజ్ భవనాల్లో 10 శాతం వరకు సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతి కల్పించింది. దీంతో భూమి వినియోగం సమర్థవంతంగా జరిగి, నిర్మాణ వ్యయాలు తగ్గే అవకాశముందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు. ఇక పెద్ద ప్లాట్ల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది. 2000 చదరపు మీటర్లకు పైగా ఉన్న ప్లాట్లలో అదనపు అంతస్తుల నిర్మాణానికి అనుమతి ఇవ్వడంతో పెద్ద ప్రాజెక్టులకు ఊతం లభించనుంది. రోడ్ వెడల్పు ఆధారంగా అదనపు అంతస్తుల సంఖ్యను నిర్ణయించారు. 40 ఫీట్ వెడల్పు రోడ్ ఉన్న ప్రాంతాల్లో 3 అంతస్తులు, 60 ఫీట్ వద్ద 4 అంతస్తులు, 80 ఫీట్ వెడల్పు రోడ్ ఉన్న ప్రాంతాల్లో 5 అదనపు అంతస్తులు నిర్మించుకునే అవకాశాన్ని కల్పించారు. దీని ద్వారా రవాణా సౌకర్యాలు ఉన్న ప్రాంతాల్లో అధిక సాంద్రత అభివృద్ధికి మార్గం సుగమమవుతుంది. టీడీఆర్ వినియోగంపై ప్రభుత్వం కఠిన నిబంధనలు విధించింది. 10 అంతస్తులకుపైగా ఉన్న భవనాల్లో టీడీఆర్ వినియోగం తప్పనిసరి కాగా, 20 అంతస్తులకుపైగా ఉన్న భవనాలకు 5 శాతం టీడీఆర్ లోడింగ్ అమలు చేయనున్నారు. అదేవిధంగా, బిల్డింగ్ అనుమతి పొందే సమయంలో 50 శాతం టీడీఆర్ సమర్పించాల్సి ఉంటుంది. మిగిలిన 50 శాతం టీడీఆర్‌ను ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందే ముందు తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ విధానం ద్వారా నిర్మాణ ప్రక్రియలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందని అధికారులు పేర్కొన్నారు. టీడీఆర్ వ్యవస్థ ప్రధానంగా పట్టణ ప్రణాళికలో కీలక పాత్ర పోషిస్తుంది. అభివృద్ధి చేయలేని లేదా ప్రజాప్రయోజనాల కోసం భూమి వదిలిన యజమానులు తమ నిర్మాణ హక్కులను ఇతర ప్రాంతాల్లో ఉపయోగించేలా బదిలీ చేయగలరు. ఈ విధానం ద్వారా ప్రభుత్వానికి భూమి సేకరణ సులభమవుతుండగా, నగరాల్లో రోడ్లు, పార్కులు, పబ్లిక్ స్పేస్‌ల అభివృద్ధికి సహకారం లభిస్తుంది. మొత్తంగా ఈ కొత్త మార్పులు రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను పెంచడంతో పాటు, ప్రణాళికాబద్ధమైన పట్టణాభివృద్ధికి దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు భవిష్యత్తులో తెలంగాణ నగరాల రూపురేఖలను మార్చే అవకాశముందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# అబద్ధాల కాంగ్రెస్ పార్టీ..అంకెల గారడీ బడ్జెట్

**కాంగ్రెస్ ప్రభుత్వం నోరు తెరిస్తే అబద్ధాలు**
**పథకాల అమలు చేయడంలో విఫలం**
**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు**



**జై భీమ్ న్యూస్/ పర్వతగిరి మార్చి 22**

కాంగ్రెస్ పార్టీ నాయకులు నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని, ప్రతిసారి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలను పునరావృతం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారని 2023 డిసెంబర్ నుంచి 2026 ఫిబ్రవరి వరకు సుమారు 3.47 లక్షల కోట్లు రూపాయలు అప్పులు తీసుకుని, అందులో 3.30 లక్షల కోట్లు రూపాయలు వడ్డీలకు చెల్లించామని, కేవలం 17 వేల కోట్లు రూపాయలు మాత్రమే ఖర్చు చేశామని చెప్పడం అసత్యమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అప్పులను రీషెడ్యూల్ చేసి పూర్తిగా చెల్లించినట్లు ప్రచారం చేయడంసరికాదన్నారు.సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రజలకు నిజాలు చెప్పి గత ప్రభుత్వం తీసుకొచ్చి పథకాలను పునరుద్ధరించాలన్నారు.

**కాంగ్రెస్ బడ్జెట్ గారడి బడ్జెట్ -మాజీ పిఎసిఎస్ చైర్మన్ మోటాపోతుల మనోజ్ గౌడ్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలయింది,రాష్ట్ర ప్రజలందరినీ కాంగ్రెస్ పార్టీ నిలువునా ముంచింది.ఆరు గ్యారెంటీ ల పేర్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.ఈ బడ్జెట్ పూర్తిగా అసంపూర్తిగా ఉందని తెలంగాణ ప్రజలు ప్రత్యేకంగా గమనిస్తున్నారు. బడ్జెట్ అంకెల గారడి బడ్జెట్ ఈ బడ్జెట్ డోల్ల... మహిళలను కోటీశ్వరులు చేస్తామని కోటి పలుకులు పలికారు,నిరుద్యోగులకు రాజీవ్ యువకిరణాలు పథకం ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశారు. మహిళలకు తులం బంగారం అన్నారు..ఏ ఒక్కరికైనా ఇచ్చారా..? వికలాంగులకు వాహనాలని అన్నారు.ఇలా అనేక స్కీములు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ నాయకుడు ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు.

**కాంగ్రెస్ సర్పంచ్ లకే ఎన్ ఆర్ యస్ జీ నిధులు-బిఆర్ఎస్ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్**

పర్వతగిరి మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులకు మాత్రమే ఎన్ఆర్ యస్ జి నిధులు కేటాయిస్తున్నారు. మండల వ్యాప్తంగా 14 మంది బిఆర్ యస్ సర్పంచులు ఉంటే ఏ ఒక్క గ్రామానికి కూడా నిధులు కేటాయించకపోవడం వివక్షత చూపినట్లే. పర్వతగిరి మండలం నుండి అత్యధిక మెజారిటీ ఇచ్చారని చెప్పుకునే నాయకులు సంబంధిత అధికారులు అన్ని గ్రామాలకు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు వచ్చే విధంగా చొరవ తీసుకొవాలి లేని పక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న బిఆర్ఎస్ సర్పంచ్లు వార్డు మెంబర్లతో కలిసి కలెక్టరేట్ స్థానిక ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏంయంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, ఏంయంసి మాజీ డైరెక్టర్ లు బొయినపల్లి యుగేందర్ రావు,పట్టాపురం యాకాంతం గౌడ్, జిల్లా నాయకులు చీమల బిక్షపతి,పర్వతగిరి మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు,చిన్నపాక శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు,మండల యూత్ నాయకులు బోట్ల మధు, నారాయణపురం మాజీ ఉపసర్పంచ్ బొమ్మెర లింగమూర్తి,కల్లెడ వార్డు మెంబర్ లు చిరుత విజయ్,దోమ్మటి రాజు,లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కన్నవారిని వదిలేస్తే జీతంలో కోత

**తెలంగాణలో కొత్త చట్టం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మారిన కాలంతో పాటు మనుషుల మధ్య బంధాలు బలహీనపడుతున్నాయి. ముఖ్యంగా కన్నవారిని వృద్ధాప్యంలో చూసుకోవాల్సిన బాధ్యతను పిల్లలు విస్మరిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. ఈ సామాజిక సమస్యకు పరిష్కారంగా, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక అడుగు ముందుకు వేసింది. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగులకు గట్టి గుణపాఠం చెప్పేందుకు 'టీఈఏఎంపీఎస్-2026' (తెలంగాణ ఎంప్లాయీస్ అకౌంటబిలిటీ ఫర్ మెయింటెనెన్స్ ఆఫ్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్) పేరుతో ఒక కొత్త చట్టాన్ని తీసుకురాబోతోంది. ఈ చట్టం ప్రకారం తమను పిల్లలు పట్టించుకోవడం లేదని వృద్ధ తల్లిదండ్రులు ఫిర్యాదు చేస్తే, ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగుతుంది. విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే సదరు ఉద్యోగి జీతం నుంచి 15 శాతం లేదా గరిష్ఠంగా రూ.10,000 (ఏది తక్కువైతే అది) కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఒకవేళ ఇంట్లో ఒకరి కంటే ఎక్కువ మంది పిల్లలు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటే ఆ కోత మొత్తాన్ని అందరి జీతాల నుంచి సమానంగా వసూలు చేస్తారు. ఈ నిబంధనలు ప్రభుత్వ శాఖలతో పాటు కార్పొరేషన్లు, బోర్డులు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేసే వారందరికీ వర్తిస్తాయి. బాధిత తల్లిదండ్రులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో జిల్లా కలెక్టరేట్లలో ఫిర్యాదు చేయవచ్చు. కేవలం 45 రోజుల్లోనే సమస్యను పరిష్కరించేలా గడువు విధించడం ఈ చట్టంలోని మరో ముఖ్యమైన అంశం. ఒకవేళ కలెక్టర్ తీర్పుతో సంతృప్తి చెందకపోతే, రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని ప్రత్యేక కమిషన్‌ను ఆశ్రయించే వెసులుబాటు కూడా కల్పించారు. అయితే, సొంతంగా పెన్షన్ లేదా ఇతర ఆదాయ వనరులు లేకుండా, పూర్తిగా పిల్లలపైనే ఆధారపడిన వృద్ధులకు మాత్రమే ఈ చట్టం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అసోంలోని 'ప్రణామం' చట్టం స్ఫూర్తితో ఈ బిల్లును రూపొందించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 309 ప్రకారం ఉద్యోగుల ప్రవర్తనా నియమావళిలో మార్పులు చేసే అధికారంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తాజా సమాచారం ప్రకారం, సోమవారం జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం తెలపనున్నారు. అనంతరం, ఒకటి రెండు రోజుల్లోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ చట్టం అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది.

# అవమానాలు ఇక చాలు

**రాజీనామాకు ముహూర్తం ఖరారు చేసిన జీవన్ రెడ్డి**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి టి. జీవన్‌రెడ్డి పార్టీని వీడాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత 20 నెలలుగా పార్టీలో తీవ్ర అవమానాలు, మానసిక క్షోభ అనుభవిస్తున్నానని, ఇకపై కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయనున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాకు చెందిన తన ముఖ్య అనుచరులు, కార్యకర్తలకు ఆయన ఒక లేఖ రాశారు. "అవమానాలు భరిస్తూ పార్టీలో కొనసాగలేను" అని ఆ లేఖలో తన ఆవేదనను జీవన్‌రెడ్డి వ్యక్తం చేశారు. పార్టీలో తనకు రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తున్నారని, ఇది మానసికంగా ఎంతో బాధించిందని ఆయన వాపోయారు. తన భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై త్వరలోనే స్పష్టత ఇస్తానని జీవన్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో సమావేశమై, వారి సలహాలు సూచనలు తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ప్రకటిస్తానని లేఖలో పేర్కొన్నారు. "నా రాజకీయ ప్రస్థానంలో మీ తోడు, మార్గదర్శనం కావాలి" అని ఆయన కార్యకర్తలను కోరారు. జీవన్‌రెడ్డి రాజీనామా ప్రకటనతో ఆయన ఏ పార్టీలో చేరతారనే దానిపై జగిత్యాల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఆయన నిర్ణయం స్థానిక రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ ఇక కఠినం

**కొత్తగా ఆన్‌లైన్ టెస్ట్ తప్పనిసరి**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియలో రాష్ట్ర రవాణా శాఖ కీలక మార్పులు తీసుకు వస్తోంది. రోడ్డు ప్రమాదాలను అరికట్టే లక్ష్యంతో ఇకపై లైసెన్స్ పొందాలంటే కొత్తగా ఓ ఆన్‌లైన్ పరీక్షను తప్పనిసరి చేయనుంది. ఇప్పటికే ఉన్న లెర్నర్ లైసెన్స్ (ఞూ=), డ్రైవింగ్ టెస్ట్‌లకు అదనంగా ఈ 'రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్' పరీక్షను తీసుకువస్తున్నారు. ఈ కొత్త విధానం ఏప్రిల్ మొదటి వారం నుంచి అమలులోకి రానుంది. కొత్త నిబంధన ప్రకారం ఎల్‌ఎల్‌ఆర్ కోసం దరఖాస్తు చేసే ముందే అభ్యర్థులు మూడు గంటల పాటు ఆన్‌లైన్‌లో రోడ్డు భద్రతా పాఠాలు వినాలి. డ్రైవింగ్‌లో చేసే చిన్న పొరపాట్లు ఎలా ప్రాణాంతకంగా మారతాయో వీడియోల రూపంలో వివరిస్తారు. కెమెరా ఉన్న కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా ఇంట్లో నుంచే ఈ పరీక్ష రాయవచ్చు. ఇందులో ఉత్తీర్ణులై సర్టిఫికేట్ నంబర్ పొందాకే ఞూ= స్లాట్ బుక్ చేసుకోవడానికి వీలవుతుంది. దేశవ్యాప్తంగా ఏటా 1.7 లక్షల మంది, తెలంగాణలో సుమారు 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. ఈ మరణాల సంఖ్యను తగ్గించేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే రవాణా శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. తొలుత ఈ విధానాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రారంభించి, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని అధికారులు యోచిస్తున్నారు. దీనికోసం నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (చీ×జ) ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేస్తోంది. లైసెన్స్ పొందడం కొంత కఠినంగా మారినా, ఈ విధానం రోడ్డు ప్రమాదాల నియంత్రణకు దోహదపడుతుందని అధికారులు విశ్వసిస్తున్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్...

**పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**
**పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు అందిస్తామన్న ఎమ్మెల్యే నాగరాజు**

**జై భీమ్ న్యూస్ / పర్వతగిరి 22మార్చి**





ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు పెన్నిదని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. నేడు పర్వతగిరి మండలానికి సంబంధించిన 83 మంది లబ్దిదారులకు రూ.83,09,628 (83 లక్షల 9 వేల 628) విలువ గల కళ్యాణలక్ష్మీ, షాధీ ముబారక్ చెక్కులను పర్వతగిరి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇల్లుకు ముగ్గు పోసి నాయకులు, కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయం విచ్చేసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఈ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నూతన వధూవరులకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పథకం ప్రారంభించబడిందని అన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందని, రాష్ట్రంలో పేదలకు నూతన రేషన్ కార్డు అందజేసి రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, ఆడబిడ్డల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మహిళా సర్పంచులు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల్లో మంచి పేరు సంపాదించుకోవాలని, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామని, తనకు అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన పర్వతగిరి మండల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని, వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్య రంగంపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ముందుకు వెళ్తున్నామని, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను తెలియజేయాలని, అర్హులైన పేద ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తామని, గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని డబ్బులు వసూలు చేసిన చరిత్ర ఉందని, ప్రస్తుతం ఒక్క రూపాయి లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ఇందిరా మహిళ విషయంలో డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని పార్టీ నేతలను ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎవరికీ ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న మోడల్ హౌస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకట స్వామి, ఎంవో శేషు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, సర్పంచులు చిదురు శంకర్, మంజుల, గాడిపెల్లి మహేందర్, నరేష్, కనకయ్య, శ్రీనివాస్, మూడు లక్ పతి, కిషన్ నాయక్, శ్రీనివాస్, గాడుల రమేష్, విజయలక్ష్మీ, డెక్క సునీత, విజయ, ఉపసర్పంచ్ రాజు, దూడల మల్లన్న చైర్మన్ కారింగుల రాము, వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతులకు డబుల్ గుడ్‌న్యూస్..

**రైతు భరోసా నిధుల విడుదలతో పాటు కొత్త పరిశ్రమ ప్రారంభం**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకే రోజు రెండు శుభవార్తలు అందించింది. పంట పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకం నిధులను నేడు విడుదల చేయనుంది. దీంతో పాటు సిద్దిపేట జిల్లా నర్మెటలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం సభా వేదిక నుంచే రైతు భరోసా నిధులను అధికారికంగా విడుదల చేస్తారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1.50 కోట్ల ఎకరాలకు లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం రూ.9,000 కోట్లను సిద్ధం చేసింది. రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులు ఉండగా, తొలి విడతలో ఎకరం వరకు భూమి ఉన్న 24.32 లక్షల మంది రైతులకు పెట్టుబడి సాయం అందించనున్నారు. ఇందుకోసం రూ.3,590 కోట్లను ప్రభుత్వం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు బదిలీ చేయనుంది. ఆదివారం బ్యాంకులకు సెలవు కావడంతో సోమవారం నుంచి ఈ నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. దీని తర్వాత సుమారు ఇరవై రోజుల వ్యవధిలో రెండో విడతగా రూ.2,650 కోట్లు, చివరి విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నర్మెటలో నూతన ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుండటంతో ఉత్తర, దక్షిణ తెలంగాణలోని 18 జిల్లాల రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పరిశ్రమలోనే రూ.80 కోట్లతో రిఫైనరీని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది పూర్తయితే పామాయిల్‌ను స్థానికంగానే ఉత్పత్తి చేసి, మార్కెటింగ్ చేసే అవకాశం ఉంటుంది. ఈ ఏడాది చివరి నాటికి ఖమ్మం, ములుగు, పెద్దపల్లి, వనపర్తి, గద్వాల జిల్లాల్లో మరో ఆరు కొత్త ఫ్యాక్టరీలు అందుబాటులోకి వస్తాయని వ్యవసాయ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఇదే సమయంలో రాష్ట్రంలో పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. డిమాండ్ ఎక్కువగా ఉండి, కొరతగా ఉన్న పంటలను పండించే రైతులకు బోనస్ ఇవ్వాలని యోచిస్తోంది. ఇప్పటికే సన్నవడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం.. ఆయిల్ పామ్‌తో పాటు ఇతర నూనెగింజలు, పప్పుధాన్యాలు, మొక్కజొన్న వంటి పంటలకు కూడా ప్రోత్సాహకాలు అందించే అంశాన్ని పరిశీలిస్తోంది. దీనిపై నేటి సభలో ముఖ్యమంత్రి ప్రకటన చేసే అవకాశముందని తెలుస్తోంది.

## బంజారాహిల్స్‌లో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హల్ చల్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఏపీలోని అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ హైదరాబాద్‌లో కలకలం సృష్టించారు. నగరంలోని బంజారాహిల్స్‌లో ఉన్న ఓ వివాదాస్పద స్థలం వద్ద ఆయన హంగామా చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. వివరాల్లోకి వెళితే... బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వెనుక ఉన్న ఆనంద్ ప్రభాత్ సొసైటీ స్థలంపై కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఆదివారం ఉదయం సీఎం రమేశ్ తన అనుచరులతో కలిసి ఈ స్థలానికి చేరుకున్నారు. అక్కడ ఉన్నవారిని ఉద్దేశిస్తూ, "వీడియో తీయ్" అంటూ తన సిబ్బందిని ఆదేశిస్తున్న దృశ్యాలు బయటకు వచ్చిన వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆయన రాకతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ వివాదం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు చేరినట్లు సమాచారం. అయితే, సీఎం రమేశ్ ఆ స్థలానికి ఎందుకు వెళ్లారు? ఈ ఘటనపై ఎవరైనా ఫిర్యాదు చేశారా? అనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం ఈ వ్యవహారంపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.



## రామ్ చరణ్ 'పెద్ది'లో మృణాల్ ఠాకూర్ ఐటమ్ సాంగ్..?

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమాపై ఓ ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ కనిపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ స్పెషల్ సాంగ్‌లో మృణాల్‌తో పాటు మరో ఇద్దరు హీరోయిన్లు కూడా ఉంటారని కొందరు అంటుండగా, కేవలం ఆమె మాత్రమే ఉంటుందని మరికొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం 'పెద్ది' చివరి దశ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులతో శరవేగంగా ముందుకు సాగుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## మోదీకి నేను 'అంధభక్తురాలిని'..

### 'ధురంధర్ 2' సినిమాపై రేణు దేశాయ్ కామెంట్స్ వైరల్!

నటి రేణు దేశాయ్ సోషల్ మీడియా వేదికగా చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రధాని నరేంద్ర మోదీని, బీజేపీని ప్రశంసిస్తూ తాను "గర్వపడే అంధభక్తురాలిని" (ౖాతీశీబుస ాూఅనష్ట్రఎష్ట్ఘున్) అని ఆమె బహిరంగంగా ప్రకటించారు. తాజాగా 'ధురంధర్ 2' సినిమాను సమీక్షిస్తూ ఆమె పెట్టిన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్: ది రివెంజ్' చిత్రాన్ని వీక్షించిన అనంతరం రేణు దేశాయ్ తన అభిప్రాయాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. ఈ క్రమంలో ఆ సినిమాలోని ఓ సన్నివేశాన్ని ఆమె ప్రత్యేకంగా హైలైట్ చేశారు. ఆ వీడియో క్లిప్‌లో అస్వస్థతతో ఉన్న దావూద్ ఇబ్రహీంను పోలిన ఓ విలన్ పాత్ర, "ఎప్పటి నుంచైతే ఈ చాయ్‌వాలా హిందుస్థాన్‌లో అధికారంలోకి వచ్చాడో, అప్పటి నుంచి మన వాళ్లలో భయం ఇంకా పెరిగిపోయింది" అని అంటుంది. "చాయ్‌వాలా కా జల్వా" అనే క్యాప్షన్‌తో ఉన్న ఈ వీడియోను రీషేర్ చేసిన రేణూ, "బీజేపీకి, మన అద్భుతమైన ప్రధాని మోదీజీకి నేను గర్వపడే అంధభక్తురాలిని" అని రాసుకొచ్చారు. అంతకుముందు మరో పోస్ట్‌లో మన సైనిక దళాలు, నిఘా ఏజెన్సీల పట్ల గౌరవం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సినిమాను తప్పకుండా చూడాలని ఆమె సూచించారు. "వారి వల్లే మనం మన ఇళ్లలో ప్రశాంతంగా జీవిస్తున్నాం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏపీలో జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి అధికారంలో ఉండగా, పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ రాజకీయ నేపథ్యంలో రేణు దేశాయ్ నేరుగా ప్రధాని మోదీకి, బీజేపీకి ఇంత బలంగా మద్దతు తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆమె వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది.





## రూ.2 కోట్లు మోసపోయిన కన్నడ నటి రన్యా రావు!

కన్నడ చిత్ర పరిశ్రమను కుదిపేసిన గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నిందితురాలైన నటి రన్యా రావుకు సంబంధించి ఓ విస్తుపోయే నిజం బయటపడింది. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలని స్మగ్లింగ్ మొదలుపెట్టిన ఆమె, అదే ప్రయత్నంలో ఏజెంట్ చేతిలో మోసపోయి రూ.2 కోట్లు నష్టపోయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెల్లడైంది. తక్కువ ధరకు నేరుగా ఆఫ్రికా గనుల నుంచి బంగారం కొనుగోలు చేయాలని రన్యా ప్లాన్ చేసింది. ఇందుకోసం 'బెన్' అనే ఉగాండా ఏజెంట్‌ను నమ్మింది. అయితే, ఆ ఏజెంట్ ఆమె నుంచి రూ.2 కోట్లు తీసుకుని, బంగారం ఇవ్వకుండా మోసం చేశాడు. ఆఫ్రికాలో మోసపోయిన తర్వాత, రన్యా తన పంథా మార్చింది. దుబాయ్ మార్కెట్లో బంగారం కొని భారత్‌కు అక్రమంగా తరలించడం ప్రారంభించింది. తన సవతి తండ్రి సీనియర్ పోలీస్ అధికారి (ఏడీజీపీ) కావడంతో ఎయిర్‌పోర్టులో లభించే 'ప్రొటోకాల్' సౌకర్యాన్ని దుర్వినియోగం చేసింది. దీని ద్వారా కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి సులభంగా తప్పించుకునేది. 2024 మార్చి నుంచి 2025 మార్చి మధ్య కేవలం ఏడాది కాలంలోనే ఆమె 15 సార్లు దుబాయ్ వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ పర్యటనల్లో సుమారు 127 కిలోల బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ఈడీ తన ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. దీని విలువ సుమారు రూ.102 కోట్లు ఉంటుందని అంచనా. ప్రస్తుతం ఈ కేసులో రన్యా రావు బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఆమెకు సుమారు రూ.102.55 కోట్ల భారీ జరిమానా విధించింది. ఈ కేసులో ఆమె తండ్రి పాత్రపై కూడా అంతర్గత విచారణ కొనసాగుతోంది.